RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| | | | | | |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 316 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, జూన్, 5, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
| MALKAJGIRI | VOLUME : 2 | ISSUE NO : 316 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday, June,5,2025 | PAGES : 8 RS : 4 /- |




## ఈశాన్య రాష్ట్రాల్లో

# వరదల బీభత్సం..

## 43 మంది దుర్మరణం..!

అసోం: ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అసోంలో బ్రహ్మపుత్ర, బరాక్ సహా 15కుపైగా చిన్నా పెద్ద నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దాంతో పలు రాష్ట్రాలు వరద గుప్పిట్లో ఉన్నాయి. దాదాపు 7లక్షల మంది జనం ప్రభావితమయ్యారు. వర్షాలకు పెద్ద ఎత్తున ఇండ్లు ధ్వంసమయ్యాయి. వేలాది మంది ప్రజలు సహాయ శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఇప్పటి వరకు 43 మంది ప్రాణాలు కోల్పోయారు. అసోం, మేఘాలయలో భారీ విధ్వంసం నెలకొంది. రెండు రాష్ట్రాల్లో వరద పరిస్థితి తీవ్రంగా ఉన్నది. అసోంలోని 21 జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయి. 6.32 లక్షలకుపైగా ప్రజలు ప్రభావితమయ్యారు.

**దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్**

## భారత్‌కు అందని జి-7 సదస్సు

# ఆహ్వానం



న్యూఢిల్లీ,జూన్4 : అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇందుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈనెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.



## స్టీల్, అల్యూమినియంపై

# 50 శాతం సుంకాలు..

### ఉత్తర్వులపై సంతకాలు చేసిన ట్రంప్

ఢిల్లీ,: రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై ట్రంప్ తాజాగా సంతకాలు చేశారు. టారిఫ్‌లు అమెరికా కాలమానం ప్రకారం..



## పాలన చేతగాని

# కాంగ్రెస్ పార్టీ

### వేములవాడ కోడెల మృతి దారుణం
### ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట, తెలంగాణ దిశ:కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు. ఈ మధ్యే మాపై కేసులు పెట్టడం, కమిషన్లు ఏర్పాటు- చేయడం తప్ప అసలు సమస్యలపై ప్రభుత్వాన్ని పట్టించుకోడం లేదని, నిజమైన ప్రజా సమస్యలను వదిలి మిగతా విషయాల్లో బిజీ అయ్యారని తెలిపారు. ఇక రేపటి కేబినెట్ సమావేశంలో రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా పిలుపునిచ్చారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై..

# మంత్రి దామోదర ఆరా

### ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం

హైదరాబాద్,జూన్4,తెలంగాణ దిశ: తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.






## రాజకీయ దురుద్దేశంతో

# కేసీఆర్‌కు నోటీసులు

### కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
### ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్,,తెలంగాణ దిశ: రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు.



## కవిత లేఖ వెనక కేసీఆర్

# వ్యూహం: కొండా

హైదరాబాద్,,తెలంగాణ దిశ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన లేఖ రాజకీయ డ్రామా మాత్రమేనని, దీని వెనుక అసలు స్కెచ్‌ను మాజీ సీఎం కేసీఆరే తయారుచేశారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ డ్రామా ద్వారా కవిత మీడియా దృష్టిని ఆకర్షించగలిగిందని, హెడ్‌లైన్లలో నిలవడమే లక్ష్యంగా ఇది సాగించబడిందని వ్యాఖ్యానించారు. కవిత తన ఉద్దేశాన్ని సాధించగలిగింది. బీఆర్ఎస్ ప్రజాదరణ కోల్పోతుండటంతో దృష్టి మళ్లించేందుకు ఇది వ్యూహాత్మకంగా తయారుచేసిన స్క్రిప్ట్ అని అన్నారు. ఇది పూర్తిగా ట్రాష్ డ్రామా. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచే ఈ స్కెచ్‌లన్నీ జరుగుతున్నాయని కొండా తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రాజకీయాల్లో ప్రొఫెషనల్. అవసరమైతే కాళ్లు పట్టుకుంటారు, లేకపోతే జుట్టు పట్టి తన్నేస్తారు.



జోగులాంబ గద్వాల,తెలంగాణ దిశ: ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన టెంట్లు, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ

# ఆందోళన



కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత

# సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- కుత్బుల్లాపూర్ లో రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు**

**- మహాసభల సందర్బంగా ఇంటింటికీ సీపీఐ ప్రచార కార్యక్రమాలు**


**- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. కుత్బుల్లాపూర్ లోని మహారాజ గార్డెన్ లో ఆగస్టు 19-22 వరకు నిర్వహించ తలపెట్టిన సీపీఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల సందర్భంగా షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం ఆహ్వాన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సాంబశివరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మహాసభలకు జాతీయ నేతలు, అన్ని జిల్లాల నుండి దాదాపు వెయ్యి మంది పార్టీ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై, రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులపై, చర్చలు జరిపి తీర్మానాల రూపంలో భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదిక కానుందన్నారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణ అంటే పార్టీ నూతన ఉత్సాహంతో పాటు పార్టీ ఎదుగుదలకు తార్కాణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ. యూసుఫ్, సీపీఐ మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. నర్సింహా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ. సాయిలు గౌడ్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమామహేష్, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, జీ. దామోదర్ రెడ్డి, జే. లక్ష్మీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. స్వామి, హరినాథ్ రావు, ఎస్. శంకర్ రావు, శంకర్, టి. సత్య ప్రసాద్, కృష్ణ, లతో పాటు సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం అభినందనీయం

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**



**ములుగు, జూన్ 04, (తెలంగాణ దిశ) :** యూనియన్లకు అతీతంగా ఇటీవల మృతి చెందిన నిరుపేద జర్నలిస్ట్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం సేకరించి ఇవ్వడం అభినందనీయమని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. ఇటీవల ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన తొగరి శంకర్ కుటుంబానికి తోటి జర్నలిస్టులు రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేసారు. తొగరి శంకర్ గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలంటూ వివిధ ప్రచార మాధ్యమాల్లో మీడియా గ్రూపుల్లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పడమటింటి నగేష్, చల్ల గురుగుల రాజుల ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా 25 వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని పోస్టల్ బాండ్ రూపంలో జర్నలిస్ట్ శంకర్ కుమార్తె సహస్రకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఇంత మంచి కార్యక్రమానికి ముందుండి విరాళాలను సేకరించిన పడమటింటి నగేష్ చల్లగురువుల రాజు.. సంఘ రంజిత్ లను కలెక్టర్ అభినందించారు. తమ వంతు సహాయంగా శంకర్ కుటుంబానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వీలైనంత సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బాధితులు జయశంకర్ భూపాల పల్లి జిల్లాకు చెందినవారు కావడంతో అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి సాయం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్, జిల్లా అధ్యక్షుడు చల్లగురువుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో స్మార్ట్ అండ్ సేఫ్ కాలనీగా గోదావరి హోమ్స్





**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :**జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ కాలనీలో సుమారు నాలుగు లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత మరింత పటిష్టమవుతుందన్నారు. గతంలో ఎస్ ఎన్ డిపి నిధుల ద్వారా గోదావరి హోమ్స్ నందు మురుగు నీరు ప్రవాహ సమస్యను పరిష్కరించగలిగామని అన్నారు. రానున్న రోజుల్లో గోదావరి హోమ్స్ కాలనీలోని పార్కుతో పాటు సీసీ రోడ్డు పనులను చేపట్టి కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. రానున్న రోజుల్లో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సబ్ ఇన్ స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి కె.రామా చారి, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులో వచ్చిన ఆర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**





**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 04, (తెలంగాణ దిశ)**రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వంపై భరోసా కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగానిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం మేడ్చల్ మండలం సోమారం గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని ఆదేశించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డు లను సక్రమంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు ఏ విధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని ఆయన సూచించారు. రైతులకు సంబంధిత డాక్యుమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదారునికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆవును గోవధకు తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న భజరంగ్ దళ్

**- అక్రమంగా ఆవులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎస్ఐ రంజిత్ రెడ్డి**





**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :**దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ ప్రధాన రహదారిపై అక్రమంగా ఆవును తరలిస్తున్న వాహనాన్ని బుధవారం బజరంగ్ దళ్ గాగిల్లాపూర్ సభ్యులు అడ్డగించారు. దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ రంజిత్ రెడ్డి పోలీసులను పంపించి శ్రీ రంగవరం నుంచి జగంపేటకు తరలిస్తున్న ఆవు ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆవును తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసారు. కాపాడిన ఆవును దుందిగల్ పోలీసుల ఆధ్వర్యంలో గాజులరామారం పరిధి మహాదేవ పురం గోశాలలో అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రంజిత్ రెడ్డి గోవధ నిషిద్ధమని తెలిసినా కొందరు అక్రమంగా గోవులను తరలించి గోవధకు పాల్పడుతున్నారని, వారిపై ఖచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గోవధకు తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకొని సమాచారం అందించిన గాగిల్లాపూర్ బజరంగ్ దళ్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గాగిల్లాపూర్ బజరంగ్ దళ్ యువకులు చిన్నా ముదిరాజ్, శ్రావణ్, నితీష్, నవీన్, వర్ధన్, విష్ణు, కళ్యాణ్, మహేష్, చింటూ, వంశీ, బన్నీ, దుందిగల్ చిన్న, దుండిగల్ మనీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం స్వాధీనం



**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :**గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని బాచుపల్లి పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం విజయదుర్గా ఓనర్స్ అసోసియేషన్ కాలనీ-డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ పక్కన నిర్మానుష్య ప్రాంతంలో ఒక బ్యాగు పడి ఉండడంతో పాటు అందులో నుండి దుర్వాసన రావడంతో స్థానికులు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి చూడగా ఒక బ్యాగులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించింది. సుమారు 25 నుండి 30 సంవత్సరాల లోపు గల యువతి మెరూన్ కలర్ పంజాబీ డ్రెస్ ధరించి ఉంది. అయితే ఆ మహిళను ఎక్కడో చంపేసి మృతదేహాన్ని బ్యాగులో ఇక్కడికి తీసుకొచ్చి పడవేసినట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటన స్థలాన్ని బాలనగర్ డిసిపి కె. సురేష్ కుమార్ ఐపిఎస్ సందర్శించి స్థానిక పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హత్య గావించ బడిన మహిళను గుర్తించడం, అనంతరం హత్యకు గల కారణాలను అన్వేషించి అందుకు కారకులైన వారిని అరెస్టు చేసే దిశగా పోలీసులు ముమ్మర గాలింపును చేపట్టారు. అయితే మృతదేహం కుళ్లిపోయిన విధానాన్ని బట్టి సుమారు ఐదు రోజులకు ముందే మృతదేహాన్ని ఇక్కడ పడవేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. పరిసరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ వయస్సు గల మహిళల మిస్సింగ్ కేసులను బాచుపల్లి పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం

**- ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్, జూన్ 04, (తెలంగాణ దిశ) :**ఉప్పల్ స్వరూప్ నగర్ లోని కనిగిరి వెంకటేశ్వర స్వామి దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో ధర్మకర్తలుగా బిక్కుమల్ల రమేష్ గుప్తా, చింతలకుంట శ్రీనివాసరెడ్డి, కొన్నాని అంజిరెడ్డి, యాసోజు నరసింహ చారి, పూజారి హనుమంతు, షామీర్పేట్ రాకేష్ రెడ్డి, సుడుగు భాస్కర్ రెడ్డి, ఆనంద్ ప్రభు, నాగారం గాయత్రి దేవి, గజ్జల వెంకట్ రెడ్డి, వంక పవన్ కుమార్, కందాడి సత్తిరెడ్డి, కె. శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ వెంకన్న, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి, మోదుగు మోహన్ రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బిక్కుమల్ల అంజయ్య గుప్తా, పూజల ప్రభాకర్, ఈగ అంజయ్య ముదిరాజ్, తెలకల మోహన్ రెడ్డి, బజారు జగన్నాథ గౌడ్, ఆకిటి ఆగంరెడ్డి, భాస్కర్ రెడ్డి, బాబురావు, భూసం రఘునాథరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, నాగారం వెంకటేష్, మాశెట్టి రాఘవేంద్ర, సతి, బజార్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో గిరిజన విద్యార్థుల ప్రవేశం కోసం దరఖాస్తుల స్వీకరణ




**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 04, (తెలంగాణ దిశ) :**గిరిజన బాలబాలికలకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పద్మజ తెలిపారు. జిల్లాలో 35 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వివరించారు. ఇందులో మూడవ తరగతిలో 17 సీట్లు, 5వ తరగతి లో 9 సీట్లు, 8వ తరగతిలో 9 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వివరించారు. గిరిజన తెగలకు చెందిన లంబాడా, ఏరుకుల ఇతర ఉప-కులాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలను ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు. దరఖాస్తుతో పాటు కుల ఆదాయ ఆధార్ రేషన్ కార్డ్ తో పాటు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈనెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 99591 59629 సెల్ నెంబర్ లో సంప్రదించవచ్చు.

# సంపాదకీయం

## పన్నుల విధానంతో ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఐ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యలు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి. పాలకుల నిజ స్వరూపాన్ని నిగ్గదీయాలి. అప్పుడే పాలకులు దారికొస్తారు.

# తెలంగాణ క్రికెట్ అభిమానులందరూ ఏకం కావాలి

**- టీడీసీఏ అధ్యక్షులు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి**



**హైదరాబాద్, జూన్ 4, (తెలంగాణ దిశ) :** వందేండ్లలో తొలిసారి 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చేందుకు ఐసీసీ, బీసీసీఐ విశేష కృషి చేయగా.. ఇక్కడ 90 ఏండ్లలో తెలంగాణ గ్రామీణ క్రికెట్ అభివృద్ధికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) చేసింది శూన్యమని తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అధ్యక్షుడు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి విమర్శించారు. హెచ్‌సీఏ సవతి తల్లి ప్రేమతో తెలంగాణ గ్రామీణ క్రికెట్ ఇప్పటికే ఎంతో నష్ట పోయిందన్నారు. గ్రామీణ క్రికెటర్ల భవిష్యత్ కోసం ఇకనైనా తెలంగాణలో క్రికెట్ సంఘాలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. 90 ఏండ్లలో 9 ఉమ్మడి జిల్లాల్లో క్రికెట్‌ను అభివృద్ధి చేయలేని హెచ్‌సీఏ ఇప్పుడు 33 జిల్లాల్లో క్రికెట్‌కు ఏం చేయగలుగుతుందని ఆయన ప్రశ్నించారు. ఎటువంటి ప్రణాళిక, కార్యాచరణ లేకుండా హెచ్‌సీఏ జిల్లాల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహించి ప్రతిభావంతులైన గ్రామీణ క్రికెటర్లను వెలికి తీయ లేకపోయిందన్నారు. గ్రామీణ క్రీడాకారులు ఇటువంటి కంటి తుడుపు శిక్షణ శిబిరాలను కోరుకోవటం లేదన్నారు. రాష్ట్ర జట్టులో ప్రాతినిధ్యం న్యాయమైన వాటా దక్కాలని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్దం గడిచిన ఇప్పటి వరకు కొత్త జిల్లాల్లో క్రికెట్ సంఘాల ఏర్పాటుకు హెచ్‌సీఏ అడుగు ముందుకు వేయలేదన్నారు. ఇక కొత్త జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధిని పట్టించుకునేందుకు ఇంకెన్ని దశాబ్దాలు కాలయాపన చేస్తుందని అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. జిల్లా క్రికెటర్ల కోసం ఉచితంగా టోర్నమెంట్లు నిర్వహించటంతో పాటు అంతర్జాతీయ స్థాయి పోటీతత్వం అలవాటు చేసేందుకు అమెరికా యూత్ క్రికెట్ జట్టుతోనూ వన్డే టోర్నమెంట్ నిర్వహించిన టీడీసీఏకు బీసీసీఐ గుర్తింపు ఇవ్వటంతోనే తెలంగాణ గ్రామీణ క్రికెట్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఇందుకోసం గ్రామీణ క్రికెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సంఘాలన్నీ కలిసిరావాలని అల్లీపురం కోరారు.

# మానసిక రోగుల అస్వస్థతకు కారణమైన వారిపై చర్య తీసుకోవాలి

**- కలుషిత ఆహారంతో మృతి చెందిన కిరణ్ కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి- ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎన్ పిఆర్ డి ప్రతినిధి బృందం**



**హైదరాబాద్, జూన్ 04, (తెలంగాణ దిశ) :** హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషిత ఆహారంతో మృతి చెందిన కిరణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఘటనపై సమగ్ర విచారణ చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎన్ పిఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ డిమాండ్ చేశారు. బుధవారం ఎన్ పిఆర్ డి ప్రతినిధులు కె. వెంకట్, ఆర్. వెంకటేష్, శశికళ, మల్లేష్ లతో కూడిన బృందం ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ తో ఘటనపై చర్చించారు. కలుషిత ఆహారం వలన 71 మంది మానసిక రోగులు అస్వస్థతకు గురికావడం దురదృష్టకరమని అన్నారు. సోమవారం వడ్డించిన ఆహారం వల్ల వాంతులు, వీరేచనలు అవుతున్నా అధికారులు సరిగా స్పందించలేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల కిరణ్ అనే మానసిక రోగి మృతి చెందారని అన్నారు. మానసిక వికలాంగుల సంరక్షణను ప్రభుత్వం గాలికివాదిలేసిందన్నారు. ఘటనకు బాధ్యులైన సూపరింటెండెంట్ డాక్టర్ అనితపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కలుషిత ఆహారం కావడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# కార్మికుడికి రావలసిన గ్రాట్యుటీ డబ్బుల అంద జేత



**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :** కార్మికునికి రావలసిన గ్రాట్యుటీ డబ్బులను బిఆర్ టియు రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కంపెనీ యజమాన్యంతో చర్చించి బుధవారం అందజేశారు. మేడ్చల్ గుండ్ల పోచంపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని "ఆర్ జె పి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో వంశీ అనే కార్మికుడు గత ఐదు సంవత్సరాల నుంచి పనిచేసారు. కొన్ని అనివార్య కారణాల వల్ల కంపెనీలో పని మానేసాడు. దీంతో వంశీకి గ్రాట్యుటీ డబ్బులు రూ. 30 వేల రావాల్సి ఉంది. ఈ డబ్బుల కోసం పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని సంప్రదించినా లాభం లేకుండా పోయింది. దీంతో అతను బిఆర్ టియు నాయకుడు రవిని సంప్రదించాడు. వెంటనే స్పందించిన రవి కంపెనీ యజమాన్యంతో చర్చించి కార్మికుడికి వంశీకి రావలసిన గ్రాట్యుటీ డబ్బులు రూ. 30 వేలు ఇప్పించారు. ఈ సందర్భంగా కార్మికుడు వంశీ మాట్లాడుతూ తనకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి





**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :** ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురు చూసేవారు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. బుధవారంకుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 125 గాజుల రామారం డివిజన్ భవానీనగర్ కు చెందిన వై. నర్సమ్మ (50), చింతల్ ద్వారక నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు (62), కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన సి. శ్వేత (21) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేని కారణంగా వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు ముగ్గురికి కలిపి రూ. 6.10 లక్షలను మంజూరు చేయించి ఎల్ఓసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాప్ రెడ్డి, వై. పాండు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ మరియమ్మ తల్లి బోనాల మహోత్సవం





**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 125 డివిజన్ దేవేందర్ నగర్ లోని తమిళ బస్తీ శ్రీశ్రీశ్రీ మరియమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రోడ మేస్త్రినగర్ లో బోనాల మహోత్సవం



**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 128 డివిజన్ రోడ మేస్త్రి నగర్ లోని శ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి, శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహోత్సవం బుధవారం ఘనంగా ఇచ్చారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ లో "మార్పు - అభివృద్ధికి మలుపు" కార్యక్రమం



**కుత్బుల్లాపూర్, జూన్ 04, (తెలంగాణ దిశ) :** తెలంగాణ ప్రభుత్వం రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 4వ డివిజన్‌లోని నందనవనం పార్క్‌లో బుధవారం "మార్పు – అభివృద్ధికి మలుపు" కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు పరిధిలో ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించారు. భవిష్యత్తు లో చేపట్టబోయే కార్యక్రమాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ పురపాలక సిబ్బంది, వార్డు ఆఫీసర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, పవన్ గుప్తా, సుబ్బు, వెంకట్ రావు, రామారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

# గ్రామాల్లో నిరంతరం ఇంటింటా చెత్తా సేకరణ జరపాలి

**-తడి పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువును తయారు చేయాలి**

**- పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్**

మంథని: గ్రామపంచాయతీలలో నిరంతరం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి శ్రేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువును తయారు చేయాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ ఆదేశించారు. మంథని మండలం లోని దుబ్బపల్లి గ్రామంలో కేదారి సారమ్మ మరియు దాసరి గౌరమ్మ లు నూతన గృహ నిర్మాణం అను మతి మంజూరి కొరకై సమర్పిం చిన దరఖాస్తు పై జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ దుబ్బపల్లి గ్రామ పంచాయతీలో పర్యటించి క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు, తదుపరి గ్రామ పంచాయతీలో జరుగుచున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారిటి. శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టర్లు విడుదల చేసిన ఆశ వర్కర్లు

కమాన్ పూర్ : కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో పెద్దపల్లి మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొనాలని మంగళవారం కమాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశ వర్కర్లు మండల కేంద్రంలో సమ్మె పోస్టర్లు విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి .జ్యోతి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌తీసుకురావడం వల్ల కార్మిక వర్గం త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు హక్కులు కోల్పోతా రని ఆశ వర్కర్లకు నష్టం జరుగుతుందని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకమైన నేషనల్ హెల్త్ మిషన్ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలరూపాయలు నిర్ణయించాలని,పిఎఫ్,ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలనిఉద్యోగ భద్రత కల్పించాలని జరిగే ఈసమ్మెలో ఆశ వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులురమాదేవి అమృత స్వరూప సునీత హేమలత శ్యామల రాజేశ్వరి గౌతమి పాల్గొన్నారు

## మానవ అభివృద్ధి సూచీలో దేశం పురోగతి.. భారత్ స్థానం ఎంతంటే..!

ప్రపంచ 'మానవాభివృద్ధి సూచీ 'లో భారత్ పురోగతి సాధించింది. 2023 ఏడాదికి సంబంధించి మొత్తం 193 దేశాల్లో భారత్‌కు 130వ స్థానం దక్కింది. అంతకుముందు ఏడాది అంటే 2022తో పోల్చుకుంటే మూడు స్థానాలు మెరుగుపడింది. 2022 ఏడాదికి సంబంధించిన మానవాభివృద్ధి సూచీలో భారత్ 133వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఏడాది మూడు స్థానాలు పురోగతి చెందింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం కి సంబంధించిన మానవాభివృద్ధి సూచీ–2025 నివేదిక మంగళవారం విడుదలైంది.

# డ్రైనేజీల నిర్మాణం కోసం రోడ్డు తవ్వకాలు..!

## దమ్మాయిగూడ వాయు శక్తి నగర్ రోడ్డులో అడుగడుగునా గుంతలు..

### ప్రయాణికుల అవస్థలు.., పట్టించుకోని పాలకులు - నిత్యం అవస్థలు పడుతున్న సుమారు 15 కాలనీల ప్రజలు









**దమ్మాయిగూడ, జూన్ 04, (తెలంగాణ దిశ):** దమ్మాయిగూడ వాయు శక్తి నగర్ రోడ్డులో అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో ప్రయాణికుల అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు ఇటీవల డ్రైనేజీ నిర్మాణం కోసం రోడ్డును తొవ్వి వదిలేయడంతో మరింత అధ్వానంగా తయారైంది. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు డ్రైనేజీ కనెక్షన్ కోసం తవ్వకాలు జరిపేవారు తిరిగి వాటిని మరమ్మతు చేయకపోవడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నిత్యం వేలాది వాహనాలు, పాదచారులు రాకపోకలు సాగించే ఈ రోడ్డులో అడుగుకో గుంత ఏర్పడడంతో ప్రయాణికులు నిత్యం నరకాన్ని చవి చూస్తున్నారు.

ఇక వర్షం పడితే పరిస్థితి చెప్పాల్సిన అవసరం ఉండదు. పెద్ద పెద్ద గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు రోడ్డు పక్కన చెత్త చెదారం వేయడంతో దుర్గంధం వెదజల్లుతుంది. నాగారం - దమ్మాయిగూడ ప్రధాన రహదారి నుంచి వాయు శక్తి నగర్ కు వెళ్లే ఈ దారిలో సుమారు పది కాలనీల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. దాదాపు దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో వాయు శక్తి నగర్, అయోధ్య నగర్, ఎల్ఎన్ఆర్ కాలనీలో పెద్ద కాలనీలుగా చెప్పుకోవచ్చు. దీనికి తోడు ఈ రహదారిలో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే అకాడమీ, వెంకటేశ్వర స్వామి దేవాలయంతో పాటు సిమ్మింగ్ పూల్,

ఆశ్రమం తదితర సంస్థలు సైతం ఉన్నాయి. ప్రతి రోజు ఈ మార్గంలో కృష్ణానగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఎల్ఎన్ఆర్ కాలనీ, సైలెంట్ ఎన్ క్లేవ్, సఫారీ ఎన్ క్లేవ్, జర్నలిస్ట్ కాలనీ, వికాస్ నగర్, పివిస్ రావు నగర్ ఫేస్ టు, ఆర్ సి ఎన్ క్లేవ్, శ్రీ వేద్రాద్రి కాలనీ, అయోధ్య నగర్, స్నేహపురి తదితర కాలనీల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రోజు రోజుకు విస్తరిస్తున్న అనేక కాలనీలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గతంలో రోడ్డుదుస్థితిపై "తెలంగాణ దిశ" దినపత్రికలో అనేక వార్తా కథనాలు ప్రచురించినప్పటికీ లాభం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని వాయు శక్తి నగర్ ప్రధాన రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీల వాసులు కోరుతున్నారు.

# పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా!

**మంచిర్యాల(తెలంగాణ దిశ) :** ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి పారదర్శకమైన లబ్ధిదారుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల శ్రీరాంపూర్ కాలనీ 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్తో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతు ందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యం త నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు

చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, వార్డుసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

## గాంధీభవన్ లో కాంగ్రెస్ ముఖాముఖి

# కార్యక్రమానికి విశేష స్పందన



**హైదరాబాద్, జూన్ 04, (తెలంగాణ దిశ) :** ప్రజా పాలనలో భాగంగా బుధవారం గాంధీభవన్ లో కాంగ్రెస్ ముఖాముఖి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావు ఈ ముఖాముఖిలో పాల్గొన్నారు. అలాగే ప్రజల ఇచ్చిన వినతి పత్రాలు స్వీకరించారు. వెంటనే సంబంధిత అధికారులు ఆ సమస్యకు పరిష్కారం చూపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి బుధవారం గాంధీభవన్ లో స్వీకరిస్తున్న విషయం విధితమే. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల మెచ్చిన ప్రభుత్వమని, ప్రతి వారం ఇద్దరు మంత్రులతో పాటు ప్రభుత్వ అధికారులతో ఇలాంటి కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# డిస్క్‌లు జారిపోవద్దు.. జాగ్రత్త!

షాక్ అబ్జార్బర్స్ వాహనాలను కుదుపులు లేకుండా ప్రయాణించేలా సహకరిస్తాయి. మనిషిలో వెన్నెముకలో ఉండే డిస్క్ కూడా అంతే. మనిషి నడవడం, కూర్చోవడం, పరిగెత్తడంలో ఇబ్బందులు పడకుం డా దోహదం చేస్తాయి. ఏవైనా కారణాల వల్ల డిస్క్‌లో సమస్య ఏర్పడితే మనిషికి శారీరకంగా ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. దీంతో కూర్చోవడం కష్టమైపోతుంది. సరిగ్గా నిలబడటం కలగా మారుతుంది. నడవడం నరకంగా ఉంటుంది. కాబట్టి, మన ఉనికికి కీలకమైన డిస్క్ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి.

ఈమధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలామంది నడుమునొప్పి, మెడనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఉరుకులు పరుగుల జీవనం, గంటల కొద్దీ కంప్యూటర్ల ముందు కూర్చునే ఉద్యోగాలు, సరైన పర్యవేక్షణ లేని కసరత్తులు, గుంతలు ఉన్న రోడ్లపై ప్రయాణం మొదలైన కారణాల వల్ల ఇలాంటి రుగ్మతలు దాపురిస్తున్నాయి. చాలామందికి వీటికి గల కారణాలు తెలియవు. దీంతో పెయిన్ కిల్లర్స్‌తో కాలం గడిపేస్తారు. సమస్య ముదిరిపోయాక గానీ డాక్టర్లను సంప్రదించడం లేదు. డిస్క్, స్పాండిలోసిస్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో%ా% అసలు ఈ డిస్క్, స్పాండిలోసిస్ అంటే ఏంటి? నడుమునొప్పి, మెడనొప్పికి వీటికి గల సంబంధం, వీటి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్స గురించి తెలుసుకుందాం.

**డిస్క్ అంటే ఏంటి?:** వెన్నెముకలో రెండు ఎముకల మధ్య ఉండే గుజ్జు వంటి పదార్థాన్ని డిస్క్ అంటారు. వాహనాలకు షాక్ అబ్జార్బర్స్ ఎలానో మనిషికి డిస్క్ అలా పనిచేస్తుంది. ఎక్కువసేపు ఒకేచోట కూర్చోవడం వల్ల నడుము భాగంలో కండరాలు బలహీనపడతాయి. దీంతో డిస్క్‌కు సంబంధించిన ఇబ్బందులు త్వరగా తలెత్తే అవకాశం ఉంటుంది. ఎక్కువసేపు కూర్చుని ప్రయాణాలు చేయడం వల్ల, రోడ్ల మీద గుంతలతో శరీరం కుదుపునకు గురవడం వంటి కారణా లతో కూడా డిస్క్ సమస్యలు వస్తాయి. మితిమీరిన బరువులు ఎత్తడం, సరైన పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా వ్యాయామం చేయడం కూడా డిస్క్ ఆరోగ్యానికి మంచిది కాదు. సాధారణంగా వెన్నెముక ఎముకల మధ్యలో ఉండే గుజ్జు బయటికి వచ్చి, మెడభాగంలోని నరాలపై ఒత్తిడి చేయడం వల్ల నొప్పితోపాటు కాళ్లు, చేతులు బలహీనంగా మారే ముప్పు పొంచి ఉంటుంది. ఇంకా నడుము భాగంలో గుజ్జు బయటికి వచ్చి నరాలపై ఒత్తిడి చేసినప్పుడు కాళ్లలో విపరీతమైన నొప్పి వస్తుంది. దీన్ని సయాటికా అని పిలుస్తారు. వైద్య పరిభాషలో అయితే 'రాడిక్యులోపతి' అని కూడా అంటారు.

**స్పాండిలోసిస్:** వయసు కారణంగా వెన్నుపూస, డిస్క్‌లో వచ్చే మార్పులను స్పాండిలోసిస్ అంటారు. సాధారణంగా వయసు పెరుగుతున్న కొద్దీ డిస్క్‌లో నీటి శాతం తగ్గుతుంది. దీనివల్ల డిస్క్‌లో ఎలాస్టిసిటీ (సులువుగా కదిలే తత్వం) తగ్గుతుంది. ఫలితంగా ఎముకలు రాపిడికి గురై అరిగిపోతాయి. దీంతో నడుము లేదా మెడభాగంలో తీవ్రమైన నొప్పి, బిగుసుకుపోవడం (స్టిఫ్‌నెస్) వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. మామూలుగా అయితే 40 ఏండ్ల తర్వాత ఈ సమస్య మొదలవుతుంది. అలా కాకుండా ఏవైనా ప్రమాదాలు, గాయాలకు గురైన వారిలో చిన్న వయసులోనే స్పాండిలోసిస్ తలెత్తే అవకాశం లేకపోలేదు. ఇది సర్వైకల్ స్పాండిలోసిస్, లంబార్ స్పాండిలోసిస్ అని రెండు రకాలుగా ఉంటుంది.



**సర్వైకల్ స్పాండిలోసిస్ :**మెడ భాగంలో స్పాండిలోసిస్ ఏర్పడితే దానిని సర్వైకల్ స్పాండిలోసిస్ అంటారు.

లక్షణాలు: మెడనొప్పి. స్టిఫ్‌నెస్ వల్ల మెడ తిప్పడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. కండ్లు తిరిగినట్టుగా అనిపిస్తుంది. చేతులు, భుజాల్లో నొప్పి. చేతులు, కండరాల్లో నొప్పి. కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావడం, మంటగా ఉండటం. కొంతమందిలో తీవ్రమైన ఎముకల బలహీనత ఏర్పడి నడవలేని పరిస్థితి తలెత్తుతుంది. లంబార్ స్పాండిలోసిస్. నడుము భాగంలో స్పాండిలోసిస్ ఏర్పడితే అది లంబార్ స్పాండిలోసిస్.

**లక్షణాలు:** నడుము నొప్పి, కాళ్లలో నొప్పి, నడవలేక పోవడం. కాళ్లలో తిమ్మిర్లు రావడం, మంటగా ఉండటం. **స్పాండిలోలిస్‌థెసిస్:** వెన్నుపూసలో రెండు ఎముకలు ఒకదానిపై మరొకటి సమాంతరంగా ఉంటాయి. అయితే, వయసు పైబడటం లేదా ప్రమాదాలు జరగడం వల్ల ఎముకలు ముందూ వెనక్కి జరిగిపోతాయి. దీన్నే స్పాండిలోలిస్‌థెసిస్ అంటారు. **లక్షణాలు:** నడుముతోపాటు కాళ్లలో తీవ్రమైన నొప్పి. దీనివల్ల రోగికి నడవటం కష్టమైపోతుంది. ఆస్టియోపొరోటిక్ ఫ్రాక్చర్.


ఇది 70 ఏండ్లు దాటిన వారిలో వస్తుంది. వెన్నుపూస ఎముకలు పూర్తిగా బలహీనపడి, చిన్నపాటి గాయమైనా విరిగిపోతాయి. దీన్ని ఆస్టియోపొరోటిక్ ఫ్రాక్చర్ అని వ్యవహరిస్తారు.

**నిర్ధారణ పద్ధతులు:** స్పాండిలోసిస్, డిస్క్ సమస్యలకు సంబంధించిన నిర్ధారణ పద్ధతులు ఒకే విధంగా ఉంటాయి. అయితే, రోగి లక్షణాల ఆధారంగా అది స్పాండిలోసిసా లేక డిస్క్ సమస్యనా అనేది గుర్తిస్తారు. ఎక్స్-రే, ఎలక్ట్రోమయోగ్రఫీ (ఈఎంజీ)/ నర్వ్ కండక్షన్ వెలాసిటి (ఎన్‌సీవీ), ఎంఆర్ఐ, సీటీ-స్కాన్ వంటి పరీక్షల ద్వారా సమస్యను కచ్చితంగా గుర్తిస్తారు.

**రెండు రకాల చికిత్సలు:** మెడికల్ మేనేజ్‌మెంట్, సర్జికల్ మేనేజ్‌మెంట్ అని చికిత్సలో రెండు రకాల పద్ధతులు ఉంటాయి.


**మెడికల్ మేనేజ్‌మెంట్:** లక్షణాల ఆధారంగా చికిత్సను ప్రారంభిస్తారు. అదే సమయంలో ఫిజియోథెరపీ కూడా చేస్తారు. కొన్ని సందర్భాల్లో మందులు పనిచేయనప్పుడు మెడ, నడుము భాగంలో ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. **సర్జికల్ మేనేజ్‌మెంట్:** సమస్య తీవ్రంగా ఉండి, మందులతో తగ్గలేని స్థితిలో ఉంటే సర్జరీ చేయాలి. దీని ద్వారా బయటికి వచ్చిన గుజ్జు భాగాన్ని తొలగించి, నరాలపై పడే ఒత్తిడిని దూరం చేస్తారు. దీంతోపాటు నరానికి సరిపోయే స్థలాన్ని ఏర్పాటుచేస్తారు. ఈ సర్జరీని మైక్రోస్కోప్ లేదా ఎండోస్కోప్ పద్ధతులను ఉపయోగించి చేయవచ్చు. సర్జరీ తర్వాత రోగిని వెంటనే నడిపించడంతోపాటు మర్నాడే డిశ్చార్జ్ చేస్తారు. ఆ తర్వాత వైద్యులు సూచించన జాగ్రత్తలు పాటిస్తూ ఫిజియోథెరపీ చేయించుకోవాలి. ఇక ఆస్టియోపొరోటిక్ ఫ్రాక్చర్స్ బాధితులకు మాత్రం 'ఆర్టిఫీషియల్ బోన్ సిమెంట్' ద్వారా వెన్నుపూస ఫ్రాక్చర్ సమస్యకు చికిత్స అందిస్తారు. అయితే, వెన్నెముక సమస్య అనగానే సహజంగానే భయం, ఆందోళన చెందుతారు. కానీ,అన్ని సందర్భాల్లో సర్జరీ అవసరం పడదు. చాలావరకు సమస్యను మందులతోనే పరిష్కరించుకోవచ్చు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ రోజువారీ జీవితాన్ని గడిపేయవచు

## అల్ట్రాసౌండ్‌తో మెదడు నియంత్రణ మానసిక సమస్యల చికిత్సకు వినియోగం




లండన్, : పుర్రె లోపల ఒక చిప్‌ను అమర్చి అల్ట్రాసౌండ్ ద్వారా మెదడును నియంత్రించే అధునాతన ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. బ్రెయిన్-కంప్యూటర్-ఇంటర్ఫేస్(బీసీఐ)గా పిలిచే ఈ సాంకేతికతతో అమెరికాకు చెందిన ఫారెస్ట్ న్యూరోటెక్ అనే సంస్థ ఒక బ్రెయిన్ చిప్(ఇంప్లాంట్)ను తయారుచేసింది. ఇప్పటి వరకు ఉన్న బీసీఐ ఇంప్లాంట్లను వినియోగించేందుకు ఎలక్ట్రోడ్‌లను నేరుగా మెదడులోకి పంపించాల్సి ఉ ంటుంది. ఈ కొత్త చిప్‌ను మాత్రం పుర్రె కింద, మెదడు బయట అమరుస్తారు. దీని ద్వారా మెదడు పనితీరును సమగ్ర 3డీ మ్యాప్‌లుగా రూపొందించవచ్చు. ఆ తర్వాత అల్ట్రాసౌండ్ తరంగాల ద్వారా మెదడులోని నిర్దిష్ట న్యూరా న్ల సమూహాన్ని శాస్త్రవేత్తలు బయటినుంచి యాంత్రికంగా ఉత్తేజపరుస్తారు. తద్వారా ఆందోళన, నిరాశ, మూర్ఛ వంటి సమస్య లను దూరం చేయవచ్చని, మూడ్‌ను మార్చేయవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

## డెమెన్షియా తోకముడిచేలా..



గుండెకు మేలుచేసే ఆహార పదార్థాలు డెమెన్షియాను ఢీ కొడతాయని తేలింది. హార్వర్డ్ యూనివర్సిటీ, చైనాలోని మరికొన్ని యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు 55 ఏండ్లు, ఆపై వయసు కలిగిన 10,000 మంది నుంచి ఐదేండ్లపాటు సేకరించిన సమాచారం పరిశీలించారు. ప్రతిరోజూ మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు కూరగాయలు, రెండు కంటే ఎక్కువసార్లు పండ్లు తిన్నవారిలో కాలక్రమంలో మెదడు పనితీరు బాగా ఉన్నట్టు గ్రహించారు. బ్రసెల్స్ స్ప్రౌట్స్, కాలిఫ్లవర్, కేల్, పాలకూర వంటి ఆకుకూరలు, బీట్‌రూట్, స్కాష్ వంటి ఎరుపు, పసుపు కూరగాయలు మరింత మంచివి అని పరిశోధకులు పేర్కొన్నారు. మరో అధ్యయనంలో ఆలివ్ నూనె తీసుకున్న అమెరికన్లలో డెమెన్షియా సంబంధిత మరణం ముప్పు తక్కువని కనుకొన్నారు.

# ఈ ప్రకృతి విడిది మనమూ బుక్ చేసుకోవచ్చు





పల్లెటూరి వాసన తెలియకుండా పెరిగిందామె! కానీ, ఇప్పుడు పల్లెదనాన్ని పరిచయం చేస్తూ ఆంత్రప్రెన్యూర్‌గా రాణిస్తున్నది. ప్రకృతి ఆరాధకుడైన తన భర్త కలలను సాకారం చేస్తూ.. ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది. పచ్చని పొలాలు, పండ్ల తోటల నడుమ మండువా లోగిలి నిర్మించి.. అతిథులకు ఆహ్వానం పలుకుతున్నది. పశు పక్ష్యాదుల పలకరింపులతో అలరారే ఈ సంప్రదాయ గృహాన్ని జాయ్‌ఫుల్ వీకెండ్ డెస్టినేషన్‌గా నిలిపింది. పంటపొలాలు లేనివాళ్లు, పల్లెలకు దూరంగా వచ్చినవాళ్లు.. వారాంతంలో ఇక్కడికి వచ్చి ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఏనాడూ పల్లె వాతావరణం తెలియని ఆమె.. పట్నవాసులకు గ్రామీణ వాతావరణాన్ని అందిస్తున్న ది. వ్యవసాయ క్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మలిచిన గ్రీన్ ఎకర్స్ వ్యవస్థాపకురాలు తల్లా అనిత స్టార్టప్ స్టోరీ ఆమె మాటల్లోనే..

నేను పుట్టింది హైదరాబాద్‌లో. ఇక్కడే పెరిగాను. ఏనాడూ సిటీ దాటింది లేదు. పల్లెటూరు ఎలా ఉంటుందో కూడా తెలియదు. ఉద్యోగరీత్యా కొన్నాళ్లు అమెరికాలో ఉన్నాం. మా ఆయన తల్లా వెంకటేశ్వర్‌కు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. ఆయనతో కలిసి వ్యవసాయక్షేత్రంలోకి అడుగుపెట్టాను. అదే గ్రీన్ ఎకర్స్ వీకెండ్ హోమ్‌కు బీజం వేసింది. 1999లో సన్నిహితులతో కలిసి కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూమిలో ఆర్గానిక్ వ్యవసాయం మొదలుపెట్టాం. అలా గ్రీన్ ఎకర్స్ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఆర్గానిక్ ఫార్మింగ్ చేసినా అంతగా గిట్టుబాటు కాలేదు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే ఆలోచన వచ్చింది. అలా పదేండ్ల కిందట మా వ్యవసాయ క్షేత్రంలో అర ఎకరం విస్తీర్ణంతో తాతలనాటి మండువా ఇల్లు కట్టించాం. చుట్టూ ఆరు ఎకరాల్లో తోటలు పెంచి వీకెండ్ డెస్టినేషన్ హోమ్‌గా దీనిని తీర్చిదిద్దాం. నిత్యం బిజీగా ఉంటూ, ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కలుసుకోవడానికి ఓ అందమైన వేదిక ఇది. మా ఆయన సహకారంతో మా వ్యవసాయక్షేత్రాన్ని ఎకో ఫ్రెండ్లీ విహార కేంద్రంగా మలిచాను.

**ఇల్లే అర ఎకరం:** కేరళ, కొచ్చి లాంటి ప్రాంతాలను సందర్శించినప్పుడు అక్కడ కనిపించే మండువ లోగిళ్లు నాకెంతో నచ్చాయి. వాటిని ఆదర్శంగా తీసుకొని దీనిని రూపకల్పన చేశాను. వీకెండ్‌లో సరదాగా పంటపొలాలు, పచ్చని చెట్ల నడుమ స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పునరుత్తేజం కలిగించే ఫార్మ్ స్టే హోమ్ నిర్మాణం కోసం ఎంతగానో అధ్యయనం చేశాను. ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అరుదైన కళాకృతులు సేకరించా. నిర్మాణ శైలిలోనూ ప్రత్యేకత కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నా. కనుచూపు మేరలో చిక్కటి పచ్చదనంతో దీనిని తీర్చిదిద్దాం. అర ఎకరంలో విస్తరించిన ఈ ఇంట్లో ఆరు పడకగదులు, విశాలమైన సిట్ అవుట్, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశాం. ఒకసారి గ్రీన్ ఎకర్స్‌లో అడుగుపెడితే.. ప్రపంచాన్ని మర్చిపోయి సరదాగా కాలం గడిపేయొచ్చు.

**పసందైన విందు:** యాంత్రిక జీవనంతో పోటీపడుతూ బంధాలకు దూరమైన ఎంతోమంది ఈ పచ్చని పొలాలు, పక్షుల రాగాల నడుమ సేదతీరుతున్నారు. కాంక్రీట్ జంగిల్‌లో బతుకుతున్న ఈ తరానికి మన మూలాలను పరిచయం చేయాలన్న మా సంకల్పం దీంతో నెరవేరింది. గ్రీన్ ఎకర్స్ చుట్టూ పది ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రియ విధానంలో పంటలు సాగు చేస్తున్నాం.

ఇక్కడ పండించిన వాటినే అతిథులకు భోజనంగా అందిస్తున్నాం. గ్రీన్ ఎకర్స్‌కు ఒకసారి వచ్చిన వారంతా మళ్లీ మళ్లీ రావడానికి ఉత్సుకత చూపుతున్నారు. పంట పొలాల మధ్య హాయిగా కాలం గడుపుతున్నారు. హైదదాబాద్‌తోపాటు బెంగళూరు నుంచి కూడా గ్రీన్‌ఎకర్స్‌లో గడిపేందుకు ఔత్సాహికులు వస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి, స్వదేశానికి వచ్చినవాళ్లు తమ బంధువులతో ఇక్కడ గెట్ టుగెదర్ జరుపుకొంటున్నారు.

**అచ్చెరువొందేలా..:** ఈ స్టే హోమ్ నిర్మాణ శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దీనికోసం దక్షిణ భారతంలో కొన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, అక్కడ నుంచి పురాతన ఫర్నీచర్ సేకరించాను. ఈ లోగిలిలో కిటికీలు, ప్రధాన ద్వారాలు, తలుపులు, స్తంభాలన్నీ కూడా వంద సంత్సరాల కిందట డిజైన్ చేసినవాటి శైలిలో ఉంటాయి. ఇంటి ఆవరణ, పరిసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. పిల్లగాలికి ఊగుతూ చిన్నారులను జోలపుచ్చే ఊయలలు, నులక మంచాలు, పడుకునేందుకు పెద్ద పీటలు ఇలా ఇక్కడున్నవన్నీ అచ్చెరువొందిస్తాయి. యూఎస్‌లో స్థిరపడిన మా పిల్లలు కరోనా సమయంలో ఇక్కడికి వచ్చారు. మూడు నెలలు గ్రీన్ ఎకర్స్‌లో మేమంతా హాయిగా గడిపాం. అదే ఆనందాన్ని నాతోపాటు మరెన్నో కుటుంబాలకు అందిస్తున్నాను. ఇంతకీ మా గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే హోమ్ ఎక్కడున్నది చెప్పలేదు కదూ! తెలంగాణలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట క్షేత్రానికి దగ్గర్లో, కూనురు గ్రామ సమీపంలో ఈ ప్రకృతి నిలయం ఉంది.

## పౌరసేవల్లో డేటా రక్షణ ముఖ్యం

### సమాచార దుర్వినయోగంపైనా దృష్టి అవసరం

**అమరావతి,తెలంగాణ దిశ:**ఎపిలో 150 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి లోకేశ్ తీసుకున్న చొరవ కారణంగా, కుల, ఆదాయ ధృవీకరణ వంటి అనేక పత్రాలను నేరుగా పొందే అవకాశం ఏర్పడింది. అయితే డేటా రక్షణ చట్టం లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా అందిస్తే పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమన్న వాదనలు వస్తున్నాయి. ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా ఈ గవర్నెన్స్ సేవలు అందించేందుకు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు దాన్ని 18వ తేదీన ప్రారంభించబోతున్నట్లు సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, వాట్సాప్‌లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. 2018 నుండి డేటా ప్రైవసీ చట్టం పెండింగ్‌లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే మీ సేవ, సచివాలయ వ్యవస్థలున్నాయని, వాట్సాప్‌తో ఒప్పందం చేసుకుని సచివాలయ సిబ్బందిని తగ్గించాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, దీనివల్ల మీ సేవ సిబ్బంది నిరుద్యోగులవుతారని అన్నారు.

గోప్యంగా ఉండాల్సిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అంబానీ, మెటా వంటి కార్పొరేట్ కంపెనీలపరం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ రక్షణ చట్టం వచ్చేంత వరకు ఈ ఒప్పందాన్ని అమలు చేయొద్దని, సచివాలయ సిబ్బందిని కుదించొద్దని, మీసేవా కేంద్రాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజానికి సేవలు అందించడంతో పాటు, చట్టబద్ధత కూడా ముఖ్యమని గుర్తించి, డేటా రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## పుంజుకుంటున్న కళ్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లు





హైదరాబాద్: ఇటీవల కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లు భారీ పతనానికి గురయ్యాయి. ఈ క్వార్టర్ రిజల్ట్స్ అద్భుతంగా వచ్చినప్పటికీ వరుసగా స్టాక్ ఫాల్ అవుతూ దాదాపు 40 శాతం పడిపోయింది. కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లను పెంచేందుకు మోతీలాల్ ఓస్వాల్ కంపెనీ ఫండ్ మేనేజర్లు ఫ్రాడ్ చేశారనే ఆరోపణలు వచ్చాయి. డబ్బులు తీసుకుని కంపెనీ షేర్లను అమాంతం పెంచేశారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. కంపెనీపై వస్తున్న ఆరోపణలపై యాజమాన్యం స్పందించింది. తమ కంపెనీ షేర్లను పెంచేందుకు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ షేర్ల పతనం ఆగలేదు. కేవలం రెండు వారాలలోనే రూ.27,400 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయింది. మోతీలాల్ ఓస్వాల్ ఈ ఆరోపణలపై స్పందించింది. తమ కంపెనీ ఫండ్ మేనేజర్లు ఎలాంటి తప్పు చేయలేదని తెలిపింది. కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్ పెంచేందుకు ఎలాంటి అవినీతి చేయలేదని వివరణ ఇచ్చింది. మోతీలాల్ ఓస్వాల్ ప్రకటన తర్వాత కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లలో కదలిక వచ్చింది.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

### రెండు నెలలుగా 65 మిలియన్ యూనిట్ల డిమాండ్

### చలి తీవ్రత పెరిగినా.. తగ్గని విద్యుత్ డిమాండ్



హైదరాబాద్,,తెలంగాణ దిశ:సాధారణంగా చలికాలంలో విద్యుత్ వినియోగం తగ్గుతుంటుంది. కానీ ఇందుకు భిన్నంగా ఈసారి గ్రేటర్‌లో చలి ఎక్కువగానే ఉన్నా విద్యుత్ వినియోగం మాత్రం పెరుగుతూ ఉన్నది. 2023లో గ్రేటర్ వ్యాప్తంగా 50 నుంచి 55 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవగా.. గత రెండు నెలలుగా ప్రతిరోజూ 60-65 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవుతున్నది. 2023లో గ్రేటర్ పరిధిలో విద్యుత్ వినియోగం వార్షిక సగటు డిమాండ్ 2917 మెగావాట్ల నుంచి 2024లో 3218 మెగావాట్లకు పెరిగింది. వృద్ధి కూడా 10.18 శాతంగా నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా గత డిసెంబర్ 19నుంచి రోజూ గరిష్ఠ స్థాయిలో 257 మిలియన్ యూనిట్ల వినియోగమవుతోంది.

2023లో ఇదే సమయానికి 217 మి.యూ.లే ఉన్నది. రోజూ ఏకంగా 40 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరగడంతో డిస్కంలు అప్రమత్తమయినట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్క గ్రేటర్‌లోనే గతం కంటే అదనంగా 200 మెగావాట్ల డిమాండ్ పెరిగింది. నగరంలో పారిశ్రామిక, గృహ వినియోగం వల్ల ఈ డిమాండ్ అధికమైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నగర పరిధిలో 2024 డిసెంబర్ నాటికి 62.92 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. 2023లో 60.26 లక్షలు ఉన్నాయి. సంవత్సర కాలంలో రెండు లక్షల కొత్త కనెక్షన్లు వచ్చాయి.

ఆ నాలుగు నెలలు కీలకం..: సాధారణంగా విద్యుత్ వినియోగం మార్చి నుంచి గణనీయంగా పెరుగుతున్నది. ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠ స్థాయిలో వాడకం నమోదవుతున్నది. అయితే 2024 మార్చిలో వినియోగం 24.52 శాతం పెరుగుదల కనిపించగా, ఏప్రిల్‌లో 19.66 శాతం, మేలో 13.46 శాతం, జూలైలో 12.91 శాతం పెరుగుదల నమోదైంది. జూన్‌లో మాత్రం వినియోగం తగ్గింది. గత అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది వేసవికి డిస్కం కార్యాచరణ చేపట్టింది. గత రెండేళ్లలో 80 నుంచి 90 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదు కాగా.. ఈ సారి సెంచరీ దాటుతుందని అంచనా వేస్తున్నారు. గరిష్ఠ డిమాండ్ 5 వేల మెగావాట్లకు తగ్గట్లుగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. జనవరి చివరి వరకు అందుకు తగినట్లుగా పనులు పూర్తి చేయాలని సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ అధికారులను ఆదేశించినా ఇంకా పనుల్లో వేగం పుంజుకోలేదు. సాంకేతిక కారణాల వల్ల ఫిబ్రవరి మొదటి వారం వరకు పనులు పూర్తిచేస్తామని అధికారులు చెప్పారు. మరోవైపు గ్రేటర్లో విద్యుత్ వినియోగం పెరగడానికి గృహజ్యోతి పథకం కూడా కారణంగా అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని 10 సర్కిళ్లలో 10.5 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులున్నారు. వారిలో గతంలో ప్రతినెలా 100 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే లక్షల మంది కనెక్షన్ దారులు గృహజ్యోతి అమలుతో ప్రతినెలా 140-160 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తున్నారు. మరికొన్నిచోట్ల 180 యూనిట్ల వరకు కరెంట్ వినియోగిస్తుండడంతో విద్యుత్ డిమాండ్ పెరిగింది. గ్రేటర్ పరిధిలోని పది సర్కిళ్లలో అత్యధికంగా సంగారెడ్డి సర్కిల్‌లో 2.13 లక్షల మంది, రాజేంద్రనగర్‌లో 1.33 లక్షలు, హబ్సిగూడ సర్కిల్‌లో 1.28 లక్షలు, మేడ్చల్ సర్కిల్లో 1.15 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉండగా.. వినియోగదారులు ఎక్కువగా ఉన్న సర్కిళ్లలో 2023 కంటే 2024లో 15-20శాతం విద్యుత్ డిమాండ్ పెరిగింది.

# నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్..!


**వరంగల్,తెలంగాణ దిశ:** తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుంది. అయితే క్షేత్రస్థాయిలోని చాలా మంది ముఖ్య నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమందికే అవకాశాలు దక్కగా? మరికొంత మంది నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తైపోయింది. ఓవైపు సంక్షేమ పథకాలను పట్టాలెక్కించే పనిలో ఉంటూనే.. మరోవైపు రాజకీయంగానూ బలపడే అవకాశాలపై ఫోకస్ పెడుతూ వస్తోంది. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలను కూడా చేర్చుకుంది. కట్ చేస్తే.. త్వరలోనే స్థానిక ఎన్నికల నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పాగా వేసి? గ్రౌండ్ లో మరింత బలపడాలని భావిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పట్నుంచి? పార్టీలోని చాలా మంది నేతలు పదవులపై ఆశలు పెంచుకున్నారు. రేపు మాపు అంటూ భర్తీ ప్రకటనలు వస్తున్నప్పటికీ? ముహుర్తం మాత్రం ఖరారు కావటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత? కొన్ని పదవులను భర్తీ చేశారు. అయితే ఇంకా చాలా కార్పొరేషన్లతో పాటు జిల్లా, నియోజకవర్గస్థాయిలో నామినేటెడ్ పదవులు ఉన్నాయి. అయితే పార్టీ కోసం పని చేసిన నేతలను గుర్తించి? పదవులను ఇవ్వాలని నేతలు కోరుతున్నారు. ఇదే విషయాన్ని పదే పదే అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్తున్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు.గతేడాది చివరల్లోనే పీసీసీ అధ్యక్షుడిగావ మహేశ్ కుమార్ గౌడ్ ను నియమించారు. ఆయన జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం కీలక నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పదే పదే స్పష్టం చేస్తున్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా? అందరూ కలిసి పని చేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు. పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని చెప్పుకొస్తున్నారు.నామినేటెడ్ పదవులే కాదు? పార్టీ కార్యవర్గంలోనూ మార్పులు చేయనున్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి? కొత్త నియామకాలను చేపట్టాలని టీపీసీసీ భావిస్తోంది. అయితే నామినేటెడ్ పదవులతో పాటే కార్యవర్గంలో కూడా మార్పులు చేసే విషయంపై అధినాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిస్తోంది. ఇటీవలే మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్? ఈనెలాఖరా నాటికి నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ఓ ప్రకటన కూడా చేశారు. అధినాయకత్వం గ్రీన్ సిగ్నల్ రాగానే?. ఈ ప్రక్రియ పట్టాలెక్కుతుందని చెప్పుకొచ్చారు.అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో పదవుల భర్తీ ఆలస్యం అవుతుండటంతో పార్టీలోని నేతలు పూర్తి నిరాశ నిస్పృహలో ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే..నామినేటెడ్ పోస్టుల భర్తీని పూర్తి చేయాలని నేతలు కోరుతున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో? రాష్ట్ర నాయ కత్వం ఏం చేయబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ టీపీసీసీ నిర్ణయం తీసుకున్నా? ఢిల్లీ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తుదా..? లేక మరికొన్ని రోజులు ఆపుతుందా..? అనే విషయం లో కూడా క్లారిటీ రావాల్సి ఉంటుంది.పార్టీ పరంగా భర్తీ ప్రక్రియ ఆలస్యమవుతున్నప్పటికీ పదవులు ఆశిస్తున్న నేతలు? మాత్రం వెనక్కి తగ్గటం లేదు. ఎవరికి వారుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కింది స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు పావులు కదుపుతు న్నారు. ఎలాగైనా పదవి దక్కించుకోవాలని? రాజకీయంగా బలప డాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఆశల పల్లకిలో ఉన్న నేతల్లో ఎంత మందిని అదృష్టం వరిస్తుందో చూడాలి?!

## ఆలయ భూముల్లో సోలార్ పవర్ ఉత్పత్తి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయ భూముల్లో సోలార్ పవర్ ను ఉత్పత్తి చేయనున్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. తొలుత 22 దేవాలయాల పరిధిలోని 719.12 ఎకరాల్లో వీటిని నెలకొల్పేందుకు ప్లాన్ రెడీ అయింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ ప్లాంట్లను నెలకొల్పి సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రాథమికంగా నిర్ణయించింది. అందుకు అధికారులు గుర్తించిన 719.12 ఎకరాల ఆలయాల భూముల్లో అత్యధికంగా ఉమ్మడి మహ బూబ్నగర్ జిల్లాలోనే 356.34 ఎకరాల స్థలాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌జిల్లాలో 109.06 ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాలో 96.36 ఎకరా లు గుర్తించారు. మిగిలిన స్థలాలు ఇతర జిల్లాల్లో ఉన్నాయి.

# టిక్‌టాక్ ఈజ్ బ్యాక్..

## ట్రంప్ హామీతో యాప్ సేవల పునరుద్ధరణకు శ్రీకారం




ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ అగ్రరాజ్యం అమెరికాలో మూగబోయిన విషయం తెలిసిందే. జనబాహుల్యంలో విశేష ఆదరణ పొందిన ఈ షార్ట్ వీడియో యాప్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం ఆదివారం నుంచే అమల్లోకి రావడంతో తన సేవలను సంస్థ ఒకరోజు ముందే నిలిపివేసింది. ఈ విషయాన్ని స్వయంగా ఆ కంపెనీ మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ శనివారం ప్రకటించింది. అయితే, ఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే టిక్‌టాక్ మరో ప్రకటన చేసింది. యూజర్లకు తిరిగి సేవలను పునరుద్దరించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది. ఈ మేరకు 'యూఎస్‌లో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అంటూ పోస్టు పెట్టింది. టిక్‌టాక్ సేవలకు సంబంధించి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. టిక్‌టాక్ కంపెనీలో కనీసం 50 శాతం వాటా అమెరికా పెట్టుబడిదారుల చేతిలో ఉండేలా షరతులు విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా వాటి సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. తన ప్రమాణం తర్వాత ఈ ఆర్డర్ పై సంతకం చేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు. అయితే, 50 శాతం షరతుకు అంగీకరించాలని సూచించారు. తాము తమ వ్యాపారాన్ని చైనాకు గానీ, ఇతరులకు గానీ అప్పగించాలని అనుకోవడం లేదన్నారు. ఇలా చేయడం ద్వారా తమ దేశ పౌరుల డేటా చైనాకు చేరుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై టిక్‌టాక్ స్పందించింది. అమెరికాలో తమ సేవలు పునరుద్ధరణపై ట్రంప్ నుంచి భరోసా లభించడంతో ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు ఓ ట్వీట్ పెట్టింది. 'మా సర్వీస్ ప్రొవైడర్లతో కుదిరిన ఒప్పందం ప్రకారం.. అమెరికాలో తిరిగి టిక్‌టాక్ సేవలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ విషయంలో కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సర్వీస్ ప్రొవైడర్లు ఎదుర్కొనే పెనాల్టీలపై ఆయన హామీ ఇచ్చారు. ఫలితంగా 17 కోట్ల మంది అమెరికన్లకు టిక్ టాక్ సేవలు అందుతాయి. 70 లక్షల చిన్న వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. ఇది ఏకపక్ష సెన్సార్‌షిప్‌కు వ్యతిరేకంగా ట్రంప్ ఇచ్చిన బలమైన స్టాండ్. టిక్‌టాక్‌ను తిరిగి కొనసాగిస్తూ దీర్ఘ కాలిక పరిష్కారాల కోసం అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి పని చేస్తాం' అని తెలిపింది. మరో సందేశంలో 'అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నాల ఫలితంగా.. అమెరికాలో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అని పేర్కొంది. 2017లో ప్రారంభమైన టిక్‌టాక్‌ను భారత్ సహా అనేక దేశాలు ఇప్పటికే నిషేధించారు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కూడా దీని వినియోగ ంపై ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందేనంటూ అమెరికా ప్రతినిధుల సంభ ఇటీవల ఒక బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అదేవిధంగా జనవరి 19 లోగా యూఎస్ టిక్‌టాక్‌ను విక్రయిస్తారా? లేదా నిషేధాన్ని ఎదుర్కొంటారా? ఏదో ఒకటి నిర్ణయించుకోవాలంటూ అమెరికా సుప్రీం కోర్టు బైట్‌డ్యాన్స్‌కు డెడ్‌లైన్ విధించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే దేశంలో తన సేవలను నిలిపివేస్తున్నట్లు తాజాగా ఆ సంస్థ ప్రకటించింది. అయితే ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత టిక్‌టాక్ పునరుద్ధరణకు ప్రయత్నించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఈ క్రమంలో ట్రంప్‌నుంచి భరోసా లభించడంతో అమెరికాలో తమ సేవలు పునరుద్ధరణకు టిక్‌టాక్ శ్రీకారం చుట్టింది.

# ఈ మామిడి కాయల కోసం బౌన్సర్లు...









ఖమ్మం, ,: కిలో మామిడి పండ్ల రేటు ఎంత ఉంటుంది..? రూ.200 లేదా రూ.300 రూపాయలు ఉంటుంది. కానీ ఒక్కసారి ఊహించుకోండి... ఒక కిలో మామిడి పండ్ల ధర అక్షరాలా మూడు లక్షల రూపాయలు.. పలుకుతోంది. వినడానికి ఎంతో ఆశ్చర్యంగా ఉంది కదూ? అంత పెద్ద మొత్తంలో ధర పలకడానికి ఆ మామిడి పండ్లలో అంత ప్రత్యేకత ఏముందో తెలుసుకోవాలని ఉందా..? అయితే దీనిని మీరు కచ్చితంగా తెలుసుకోవాల్సిందే.. ఆ అరుదైన మామిడి పండ్లనే 'మియాజాకీ' అంటారు. వాటికున్న డిమాండ్‌ను బట్టి ధర ఒక్కోసారి కిలో మూడు లక్షల రూపాయల వరకు పలుకుతుంది. ఈ అద్భుతమైన విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం నగరానికి చెందిన ఓ రైతు కరోనా లాక్‌డౌన్ సమయంలో ఒక ఆసక్తికరమైన ఆలోచన చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంత డిమాండ్ ఉన్న ఈ మామిడిని మన నేలపై పండిస్తే ఎలా ఉంటుందని ఆలోచించి వెంటనే రంగంలోకి దిగారు. మధ్యవర్తుల ద్వారా కాలిఫోర్నియా నుండి ఒక్కో మొక్కను అక్షరాలా 12 వేల రూపాయలు వెచ్చించి మరీ 30 మొక్కలను దిగుమతి చేసుకున్నాడు. 2020లో నాటిన ఈ మొక్కలు ఇప్పుడు బంగారు పంటను పండిస్తున్నాయి. ఆ రైతు చెప్పిన వివరాల ప్రకారం.. ఒక్కో చెట్టుకు 2024లో 30 కాయలు కాగా, 2025లో ఏకంగా 80 కాయలు కాశాయి. ఒక్కో కాయ బరువు దాదాపు 500 గ్రాములు ఉంటుందట.. ఇతర మామిడి రకాల కంటే ఇది నెల ముందుగానే పూత, కాతకు రావడం మరో విశేషం. ఇక్కడి నేల ఈ పంటకు అనుకూలంగా ఉండటంతో.. రెండేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని కడియం నర్సరీ నుండి ఒక్కో మొక్కను 3,500 రూపాయల చొప్పున మరో 120 మొక్కలను కూడా కొనుగోలు చేశారు. అదనంగా మరో ఎకరం విస్తీర్ణంలో ఈ సాగు చేపట్టగా, ప్రస్తుతం వచ్చిన పండ్లను కేవలం కుటుంబ అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన పంటను త్వరలోనే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నాడు. మియాజాకీ మామిడి రకాన్ని పండిస్తోన్న కాకినాడ రైతు.. కేజీ రూ.2.7 లక్షలుజిల్లా ఉద్యాన అధికారులు ఈ అరుదైన మామిడి రకం గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు.

ప్రతి సంవత్సరం నవంబర్ నుండి డిసెంబర్ మధ్యలో ఈ తోట పూతకు వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ పండ్ల ధర కిలో 2.50 లక్షల నుండి 3 లక్షల రూపాయల వరకు పలుకుతాయన్నారు. రాష్ట్రంలో బహుశా ఈ ఒక్క రైతు మాత్రమే ఈ రకం మామిడిని సాగు చేస్తున్నారని భావిస్తున్నారు.

ఈ రకమైన మామిడి రసం పీల్చే పురుగులు (తామర పురుగులు, నల్లి) మరియు ఆకుమచ్చ వంటి తెగుళ్లకు త్వరగా గురవుతుంది. ఈ పండ్లకు ఇంత అధిక ధర ఉండటానికి ప్రధాన కారణం వాటి ప్రత్యేకమైన రుచి, క్రీమీ ఆకృతి.. పరిమిత ఉత్పత్తి. ఇవి ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉండి చాలా తియ్యగా ఉంటాయి. అంతేకాదు.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు (సి, ఇ, ఎ, కె).. ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మియాజాకీ మామిడి రకం మొట్టమొదటగా 1984లో జపాన్‌లోని మియాజాకి ప్రాంతంలో పండించబడింది. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. ప్రస్తుతం జపాన్‌లోనే వీటిని ఎక్కువగా సాగు చేస్తున్నారు. మన దేశంలో కూడా పంజాబ్‌కు చెందిన ఒక రైతు ఈ రకం మామిడిని సాగు చేసి, వాటి భద్రత కోసం బౌన్సర్లను నియమించిన విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి మీకు గుర్తుండే ఉంటుంది.

# ఇక రుణాలు చౌకే.. భారీగా తగ్గనున్న వడ్డీరేట్లు




**ఈ ఆర్థిక సంవత్సరం 150 బేసిస్ పాయింట్లు దిగిరావచ్చు**
**రాబోయే ఆర్బీఐ ద్రవ్య సమీక్షల్లో రెపో కోతలు**
**ఎస్బీఐ రిసెర్చ్ తాజా నివేదిక**

న్యూఢిల్లీ: రుణగ్రహీతలకు శుభవార్త. గృహ, వాహన, వ్యక్తిగత తదితర లోన్లపై వడ్డీరేట్లు తగ్గబోతున్నాయన్న సంకేతాలను ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తమ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 125 నుంచి 150 బేసిస్ పాయింట్లదాకా తగ్గించే వీలుందని సోమవారం ఎస్బీఐ రిసెర్చ్ ఓ నివేదికను విడుదల చేసింది. ఇదే జరిగితే ఆ మేరకు ఆయా బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు కూడా కస్టమర్లకు తక్కువ వడ్డీకే అప్పులివ్వనున్నాయి. అలాగే ఇప్పటికే తీసుకున్న రుణాలపైనా వడ్డీరేట్లు తగ్గి, ఈఎంఐ భారం దిగొచ్చే వీలున్నది.

దిగొస్తున్న ద్రవ్యోల్బణం: హోల్‌సేల్, రిటైల్ ద్రవ్యోల్బణం శాంతిస్తుండటంతో ఇన్నాళ్లూ కఠిన ద్రవ్య వైఖరిని అనుసరించిన ఆర్బీఐ.. ఇప్పుడు వడ్డీరేట్లను తగ్గిస్తూపోతున్నది. గత రెండు ద్రవ్యసమీక్షల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున 50 బేసిస్ పాయింట్లు తగ్గిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో రాబోయే ద్రవ్యసమీక్షల్లోనూ మరిన్ని కోతలుంటాయంటున్న ఎస్బీఐ.. 'జంబో' రేట్ కటింగ్స్‌కూ చాన్స్ ఉందని, ఒకేసారి 50 బేసిస్ పాయింట్లు తగ్గవచ్చని కూడా చెప్తుండ టం గమనార్హం. ఆహారోత్పత్తుల ధరలు శాంతించడంతో వినియోగ దారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం మార్చి నెలలో 67 నెలల కనిష్ఠాన్ని తాకుతూ3.34 శాతానికేపరిమితమైంది. మరోవై పు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నామినల్ జీడీపీ వృద్ధిరేటు 9-9.5 శాతంగాఉంటుందన్న అంచనాలు సైతంవడ్డీరేట్ల కోతలకు ఉత్సాహా న్నిస్తున్నదని 'ఇన్‌ఫ్లేషన్ అండ్ రేట్ కట్ ట్రాజెక్టరీ' పేరిట ఎస్బీఐ ఆర్థిక పరిశోధన విభాగం నుంచి వచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు. రూపీ 85-87 శ్రేణిలో...: డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ ఏడాది 85-87 శ్రేణిలో ఉండవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూపీ తీవ్ర ఒడిదొడుకులనే ఎదుర్కొన్నది. అయితే ఇటీవలికాలంలో భారీగా పుంజుకున్నది. దీంతో 85 స్థాయికి దిగువనే మారకపు విలువ ఉన్నది. అయితే తాజా అంచనా దృష్ట్యా రాబోయే రోజుల్లో రూపాయికి మళ్లీ కష్టాలు తప్పవనిపిస్తున్నది. బీవోబీ వడ్డీరేట్ల తగ్గింపు: బీవోబీ కీలక నిర్ణయం తీసుకున్నది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటును అరశాతం వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. రూ.3 కోట్ల లోపు ఎంపిక చేసిన కాలపరిమితులపై మాత్రం ఈ తగ్గింపు రేట్లు వర్తించనున్నాయని పేర్కొంది.

# తగ్గిన కూరగాయల సాగు

## కూరగాయల ధరల్లో పెరుగుదల

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. దీనికితోడు దిగుబడులు కూడా తగ్గాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. అకాల వర్షాల వల్ల కూరగాయల దిగుబడి తగ్గింది. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.80కి పెరిగిపోయింది. అది



రిటేల్ మార్కెట్లో వంద వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ.రూ.60కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు.

# సగం ధరకే పశు దాణా



**ఏలూరు,తెలంగాణ దిశ:**పాడి రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 శాతం రాయితీతో పోషకాలతో కూడిన పశువుల దాణా అందించనుంది. కుటుంబానికి గరిష్టంగా రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు గాను 450 కేజీల దాణాను పంపిణీ చేయనుంది. రూ.1100 విలువైన 50 కేజీల దాణా బస్తాను రూ.555కే అందించనుంది. పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. పశువుల పెంపకందా రులకు పోషకాలతో దాణా అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. కిలో రూ.22.11కు కొనుగోలు చేసి రైతు సేవా కేంద్రాలు, పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కే పంపిణీ చేయనుం ది. 20 శాతం ప్రొటీన్ కలిగిన పశువుల దాణాను పాడిరైతులకు అందించనుంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడిరైతులను ఈ లబ్ధి పొందేందుకు అర్హులుగా నిర్ణయించింది. ఒక్క కుటుంబానికి రెండు పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకు విడతల వారీగా 450 కిలోల దాణాను 50 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 21 లక్షల మంది పాడిరైతులకు లబ్ధి చేకూరేలా రూ.69 కోట్ల వ్యయంతో 31,067 టన్నుల దాణా పంపిణీకి ఏపీ పశు సంవర్ధక శాఖ చర్యలు చేపట్టింది. 50 కిలోల పశువుల దాణా బస్తాను రూ.1,100కు కొనుగోలు చేసి రూ.555లకే పాడి రైతులకు అందజేస్తారు. రైతులకు 50 శాతం రాయితీతో దాణా పంపిణీ చేయ డం వల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతున్నప్పటికీ...రైతులు వేసవి లో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు ఈ చర్యలు చేపట్టారు. పశువుల విక్రయాలు తగ్గించేందుకు, పాడి ఉత్పత్తులు పెంచేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. అర్హులైన పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులు కోరారు. ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంపై అప్డేట్ ఇచ్చింది. మే నెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు అందించనుంది.

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజనతో కలిపి దీనిని అమలు చేస్తారు. రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా మూడు విడతల్లో రూ.20 వేలు అందించనున్నారు. ఇందులో పీఎం కిసాన్ ద్వారా కేంద్రం రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14000 కలిపి మొత్తం రూ.20 వేలు అందించనున్నారు. ఈ ఆర్థిక సాయాన్ని మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు.

# సూపర్ సిక్స్ అమలు ఎప్పుడు?

**నెల్లూరు,తెలంగాణ దిశ:** జనసేనలో చేరికలు నిలిచిపోయాయి. గత కొద్ది రోజుల నుంచి కార్పేటర్లు మినహాయించి అదీ అవసరమైన విశాఖ వంటి ప్రాంతాలల మాత్రమే చేరికలు జరిగాయి. అంతే తప్ప ఒక స్థాయి నేతలు ఎవరూ జనసేనలో చేరకపోవడానికి కారణాలేంటన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పటయిన తొలినాళ్లలో జనసేనలో భారీ స్థాయిలో చేరికలు కొనసాగాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయ భాను, కిలారు రోశయ్య తదితరులు పార్టీలో చేరారు. దీంతో ఇంకా అనేక మంది క్యూ లో ఉన్నారన్న ప్రచారం సాగింది. అయితే కొందరు నేతలు టీడీపీ వైపు వెళ్లిపోయారు. కాపు సామాజికవర్గమయి నా ఆళ్ల నాని టీడీపీలో చేరిపోయారు. అయితే చేరిన వారంతా పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు వారికి ప్రాధాన్యత కూడా దక్కడం లేదన్న అభిప్రాయం బలంగా ఏర్పడింది. జనసేనలో చేరితే అక్కడ పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లాలంటే ముందు చాలా మంది నేతలను దాటుకుని వెళ్లాల్సి ఉంటుందని, కండువా కప్పే సమయంలో తప్ప మరోసారి ఆయనను కలిసే అవకాశముండదని అర్థమయింది. వైసీపీలో జగన్ తరహాలోనే ఇక్కడ కూడా ఉండటంతో రెండింటికీ పెద్ద తేడా ఏముందన్న ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. తోట త్రిమూర్తులు వంటి వారు కూడా జనసేనలోకి వస్తారని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పెద్దయెత్తున నేతలు వచ్చి చేరిపోతార న్న ప్రచారం చివరకు ప్రచారానికే పరిమితమయింది ఆసక్తి చూపని పవన్... కానీ చేరికలకు పవన్ కల్యాణ్ పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదని తెలిసింది. నేతలు ఎక్కువయ్యే కొద్దీ అనవసర టెన్షన్ తప్ప మరొకటి ఉండదని భావించి పవన్ కల్యాణ్ చేరికలకు సుముఖంగా లేరంటున్నారు. ప్రస్తుతం సాఫీగా సాగుతున్న పార్టీలో కొత్త వారిని చేర్చుకుని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఆయన ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. విశాఖ నేత అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరేందుకే వైసీపీకి రాజీనామా చేసినప్పటికీ పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఆయన టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇలా అనేక మంది నేతలు ప్రయత్నించినప్పటికీ పవన్ కల్యాణ్ రెడ్ సిగ్నల్ వేయడంతోనే వారు ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్నారని కూడా అంటున్నారు. రొకవైపు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరిందని, కేవలం అమరావతి మీదనే ఫోకస్ పెట్టడం, రాజధాని నిర్మాణానికే నిధులు కేటాయించడం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, అందుకే జనసేన, టీడీపీలో చేరడం కంటే వైసీపీలో కొనసాగడమే మంచిదన్న ఆలోచనలో కూడా కొందరు ఉన్నారు. నేతలు అన్ని లెక్కలు వేసుకున్న తర్వాత ఇతర పార్టీలో చేరడంకంటే ఉన్న పార్టీలోనే ఉండి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చన్న భావనలో ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద జనసేనలో చేరికలు లేవని అంటున్నారు. మరి ఏది నిజమనేది చూడాలి

# వికటించిన వైద్యం... వాట్సాప్ తో ఆపరేషన్?

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**ఏడేళ్ల నిరీక్షణ.. ఎన్నో మొక్కులు.. మరెన్నో ఆశలు.. చివరకు ఆమె కడుపు పండింది. కవలల రూపంలో ఆనందం తలుపు తట్టింది. తొమ్మిది నెలలు కాదు.. తన బిడ్డలను జీవితాంతం కడుపులో పెట్టుకుని పదిలంగా చూసుకోవాలని ఎన్నో కలలు కన్నది. కానీ.. ఆ ఆశలు ఐదు నెలలకే అడియాసలయ్యాయి. తానొకటి తలిస్తే దైవం మరొకటి తలించిందన్నట్టుగా.. విధి ఆమెకు తీరని కడుపుకోతను మిగిల్చింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన ఘటన.. ఆ తల్లిదండ్రులకే కాదు.. విన్న ప్రతి ఒక్కరి గుండె తరక్కుపోయేలా చేస్తోంది. ఎలిమినేడు గ్రామానికి చెందిన బట్టి కీర్తి.. ఏడేళ్లుగా అమ్మతనం కోసం పరితపించింది. తన నిరీక్షణ ఫలించి తన కడుపు పండింది. కడుపులో ఇద్దరు చిన్నారులు పెరుగుతున్నారని తెలిసిన క్షణం ఆమె ఆనందానికి అంతే లేదు. ఎదురుచూడగా ఎదురుచూడగా వచ్చిన గర్భం కావటంతో.. ఖర్చయినా ఫర్వాలేదని ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఐదు నెలలుగా ఆమె చికిత్స పొందుతోంది. కడుపులో కవలలున్నారని గుర్తించిన డాక్టర్.. కీర్తికి కొన్ని కుట్లు వేసి పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించింది. డాక్టర్ చెప్పినట్టుగానే.. కీర్తి కూడా చాలా జాగ్రత్తలు పాటించింది. ఆమె బిడ్డల్ని నవమాసాలు మోసింది. కడుపులో కవల పిల్లలు ఉన్నారని.. వారిని రెండు చేతుల్తో ఎత్తుకునే క్షణాల కోసం ఎదురు చూస్తూ ఉంది. కాన్పు కోసం ఎప్పుడూ తాను చూపించుకునే ఆస్పత్రికే వెళ్లింది. నొప్పులు వస్తూండటంతో అడ్మిట్ అయింది. అయితే డాక్టర్ లేదు. ఆ డాక్టర్ కు వచ్చే ఉద్దేశం కూడా లేదు. అలాంటప్పుడు వేరే ఆస్పత్రికి అయినా రిఫర్ చేయాలిలేదా..అందుబాటులో ఉన్న నిపుణుడైన వైద్యుడిని అయినా వచ్చేలా చేయాలి. కానీ ఆ డాక్టర్ కక్కుర్తి పడ్డారు. వాట్సాప్ లో ఆపరేషన్ చేశారు. ఇది వికటిచింది. ఫలితంగా ఆ తల్లి గర్భంలో ఉన్న కవలలు భూమి మీదకు రాకుండానే కన్నుమూశారు. ఈ ఘోరం హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నంలో జరిగింది. విజయలక్ష్మి ఆస్పత్రి ఉంది. అందులో అన్ని విభాగాలకూ వైద్యం చేసే డాక్టర్ ఉన్నారు. ఆయన జనరల్ ఫిజిషియన్ అయినప్పటికీ అన్నీ వైద్యాలూ చేస్తున్నారు. తన ఆస్పత్రిలో కాన్పులకూ ఏర్పాట్లు చేశారు. కన్సల్టెంట్ డాక్టర్లు ఉన్నారని బోర్డులు పెట్టుకున్నారు కానీ ఎవరు వస్తారో.. ఎవరు రారో రోగులకు తెలియదు. కాస్త దగ్గరగా ఉంటుందని ఆ ఆస్పత్రిలోనే వైద్యం చేయించుకున్న ఓ గర్భిణి మహిళ.. కాన్పు కోసం అక్కడే చేరడం పెను విషాదానికి దారి తీసింది. కడుపులో కవల పిల్లలు ఉండటంతో హఠాత్తుగా ఆమెకు నొప్పులు వచ్చాయి. అప్పటికే కాన్పు సమయం దగ్గర పడుతూండటం, నొప్పులు పెరగడంతో కుటచుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తీసుకు వచ్చారు. అక్కడి నర్సులు డాక్టర్ కు సమాచారం ఇచ్చారు. ఉన్న పళంగా అయితే తాను రాలేనని కానీ తాను చెప్పినట్లుగా చేయాలని నర్సులకు చెప్పారు. నర్సులు ఆమెను ఆపరేషన్ థియేటర్ కు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ చెప్పినట్లుగా పొట్టకోసి ఆపరేషన్ చేశారు. అయితే వైద్యం అంటే.. అదీ ఆపరేషన్ అంటే.. వాట్సా ప్ లో చేయడం సాధ్యం కాదు. చిన్న తప్పు జరిగినా ప్రాణాలు పోతాయి. అదే జరిగింది. తప్పు జరిగిపోయింది. ఆ కవలలు ఇద్దరూ చనిపోయారు. ఈ తల్లి తన బిడ్డల్ని కోల్పోవడంతో తీవ్రంగా ఆవేదన చెందింది. చివరికి ఈ విషయం బయటకు వచ్చింది. దీంతో కలకలం రేగింది. డీఎంహెచ్‌వో ఆస్పత్రిలో విచారణ చేశారు. చివరికి నిజంగానే ఆ డాక్టర్ వాట్సాప్ వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాడని నర్సులకు కొంతఎట్రైనింగ్ ఇచ్చి వాట్సాప్ లో ఆపరేషన్లు చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తేలింది. దాంతో ఆ ఆస్పత్రిని సీజ్ చేశారు. డాక్టర్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# గుంతలు పూడ్చేదెప్పుడో..? సమస్య పోయేదెప్పుడో..?



**కమ్మర్ పల్లి,తెలంగాణ దిశ:** మండల పరిధిలోని అమీర్ నగర్ నుండి కోనాపూర్ రోడ్డులో గుంతలు నిండి ఉండటం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఇనాయత్ నగర్, బీసీ తండా, డీసీ తండా గ్రామస్తులు తరచుగా ఈ మార్గం వినియోగించే ప్రధాన రహదారిగా మారగా, రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర, త్రిచక్ర వాహనాల ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, పనికి వెళ్లే కార్మికులు, ఆటోలు, బైకులు గుంతల మధ్య ఇబ్బంది పరిస్థితి నెలకొంది. మండల కేంద్రానికి కోనాపూర్ గ్రామం 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ దారి గుండా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో వాహనాలపై వెళ్లాల్సిన పరిస్థితి. చిన్న చిన్న విషయాలకు మండల కేంద్రానికి రాకపోకల వల్ల ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారు. వర్షాకాలంలో ఈ గుంతలలో నీరు నిలిచి విసుగు కలిగిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నగా కనిపించిన గుంతలు ఇప్పుడు పెరిగి ప్రాణాలకు ప్రమాదం గా మారాయి. రాత్రి వేళల్లో దీపాల వెలుగు లేక మసకబారినప్పుడు చాలా ప్రమాదం.



# ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఏ ఆహారాలను తినాలి..?

## వేటిని తినకూడదు..?

మనం రోజూ ఉదయం వివిధ రకాల బ్రేక్‌ఫాస్ట్‌లను తింటుంటాం. కొందరు ఇడ్లీలను తింటే, ఇంకొందరు దోశ, ఇంకా కొందరు పూరీ, చపాతీ, ఉప్మా వంటి అల్పాహారాలను తింటుంటారు. ఇక ఉదయం అన్నం తినే వారు కూడా చాలా మందే ఉన్నారు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం ఉదయం మనం తీసుకునే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకోవాలి. దీంతో మనకు ఆ రోజుకు కావల్సిన పోషకాలు ఉదయం ఆహారం నుంచి లభించడమే కాదు, శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. దీంతో రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట రాకుండా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. ఉత్తేజంగా పనిచేస్తారు. ఈ క్రమంలోనే ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి, వేటిని తీసుకోకూడదు.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఫైబర్, ప్రోటీన్లు ఉండేలా..: ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాలను తింటే మంచిది. బ్రౌన్ బ్రెడ్, ఓట్స్, రాగులు, జొన్నలు వంటి చిరు ధాన్యాలతో చేసిన టిఫిన్లు, పోహా, పప్పు దినుసులతో తయారు చేసే ఇడ్లీ లేదా దోశ వంటివి, కినోవా వంటి ఆహారాలను తింటే మంచిది. ఇవి శరీరానికి శక్తిని, పోషణను అందిస్తాయి. శరీరం రోజంతా యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి. అలాగే ఉదయం అల్పాహారంలో ప్రోటీన్లు ఉండేలా కూడా చూసుకోవాలి. కోడిగుడ్లు, పనీర్, మొలకలు, పప్పు దినుసులు, పెరుగు, బాదం, పిస్తా, జీడిపప్పు, చియా సీడ్స్, అవిసె గింజలు, పల్లీలు వంటివి తింటే ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలను నిర్మించడమే కాదు, శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. రోజంతా చురుగ్గా ఉండేలా చేస్తాయి. నీరసం, అలసట రానివ్వవు.

ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ముఖ్యమే..: అవకాడో, నట్స్, సీడ్స్, నెయ్యి, ఆరోగ్యవంతమైన నూనెలను కూడా ఉదయం తీసుకుంటే మంచిది. అలాగే అరటి పండ్లు, యాపిల్స్, బెర్రీలు, బొప్పాయి, పుచ్చకాయ వంటి పండ్లను మీరు తినే టిఫిన్‌లో చేర్చుకుని తింటే మంచిది. దీంతో పోషకాలను అమితంగా పొందవచ్చు. అలాగే క్యాల్షియం లభించేందుకు గాను ఉదయం పాలను తీసుకోవచ్చు. జంతు సంబంధ పాలు అంటే అలర్జీ ఉన్నవారు సోయా పాలు, బాదం పాలను తాగవచ్చు. ఇక బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకోకూడని ఆహారాలు కూడా ఉన్నాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాం. చక్కెర అధికంగా ఉండే ఆహారాలు, పేస్ట్రీలు, బేకరీ ఐటమ్స్, తీపి అధికంగా ఉండే పాన్ కేక్స్, వాఫెల్స్ వంటివి తినకూడదు.

ఇవి వద్దు..: ఉదయం టీ, కాఫీ తాగేవారు చక్కెర లేకుండా తాగితే మంచిది. లేదా బ్లాక్ టీ, బ్లాక్ కాఫీ, లెమన్ టీ సేవించవచ్చు. వీటిల్లోనూ చక్కెర కలపకుండా తాగాలి. కావాలంటే కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగవచ్చు. అలాగే ప్రాసెస్ చేయబడిన పండ్ల రసాలు, స్టోర్‌లలో కొనుగోలు చేసిన స్మూతీలు, చక్కెర ఎక్కువగా ఉండే పెరుగుకు సంబంధించిన ఆహారాలు, నూనె పదార్థాలు, వేపుళ్లు, రాత్రి మిగిలిన కూరలు, కొవ్వు ఆహారాలు, అన్నం వంటి వాటిని ఉదయం ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు. ఇవన్నీ అనారోగ్యాలను కలగజేస్తాయి. వ్యాధులకు మూల కారణం అవుతాయి. కనుక ఉదయం మీరు తినే ఆహారం ఆరోగ్యవంతమైనదిగా, పోషకాలను, శక్తిని అందించేదిగా ఉండాలి. అప్పుడు మీరు యాక్టివ్‌గా ఉండడమే కాదు, ఎలాంటి రోగాలు రాకుండా సురక్షితంగా ఉంటారు. ఆయుర్దాయం కూడా పెరుగుతుంది.

# సముద్ర గర్భంలో మందుపాతర పరీక్ష సక్సెస్ పెరిగిన భారత నేవీ సత్తా



న్యూఢిల్లీ: అత్యాధునిక సముద్ర గర్భ నావికా దళ మందుపాతరను భారత దేశం విజయవంతంగా పరీక్షించింది. దీనిని మన దేశంలోనే డిజైన్ చేసి, అభివృద్ధి చేశారు. దీనిని మల్టీ ఇన్‌ఫ్లుయెన్స్ గ్రౌండ్ మైన్ (ఎంఐజీఎం) అంటారు. డీఆర్‌డీవో, భారత నావికా దళం దీనిని విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ తెలిపింది. ఈ మందుపాతరను డీఆర్‌డీవో ల్యాబొరేటరీల సహకారంతో విశాఖపట్నంలోని నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ ల్యాబొరేటరీ అభివృద్ధి చేసినట్లు తెలిపింది. ఆధునిక స్టెల్త్ షిప్స్, జలాంతర్గాములను దెబ్బ తీసేందుకు ఇది ఉపయోగపడుతుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవో, భారత నావికా దళాన్ని ప్రశంసించారు. ఈ మందుపాతర వల్ల సముద్రంలోపల యుద్ధం చేసే సత్తా భారత నావికా దళానికి మరింత పెరుగుతుందన్నారు.

# పాదాలు చదునుగా ఉంటే..



మా అబ్బాయికి నాలుగేండ్లు. అరికాళ్లు బాగా చదునుగా (ఫ్లాట్ ఫూట్) ఉన్నాయి. చాలా చలాకీగా ఉంటాడు. అయితే, అప్పుడప్పుడూ పడిపోతూ ఉంటాడు. వైద్యుణ్ని సంప్రదిస్తే ఏ ఇబ్బందీ లేదన్నారు. ఎలాంటి చికిత్సా అవసరం లేదని కూడా చెప్పారు. మావారికి కూడా ఫ్లాట్‌ఫూట్ ఉండటం వల్ల, కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రత్యేకమైన షూస్ వాడుతున్నారు. పిల్లవాడి విషయంలో ఫ్లాట్‌ఫూట్ సమస్యాత్మకమా? పరిష్కారం చూపగలరు. పిల్లల్లో అరికాళ్లు చదునుగా ఉండటం సర్వసాధారణం. పిల్లలకు మూడు నుంచి నాలుగు సంవత్సరాల మధ్య పాదాల్లో ఆర్చెస్ ఏర్పడతాయి. కొంతమందిలో ఐదారేండ్లు కూడా పట్టొచ్చు. కాకపోతే,ఈ ఫ్లాట్‌ఫూట్ అనేది కుటుంబంలో ఎవరికైనా ఉంటే.. పిల్లలకూ వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇంతకుముందే వైద్యుడికి చూపించామన్నారు. అయితే ఒకసారి పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ వైద్యుణ్ని సంప్రదించండి. బహుశా ఇప్పటికిప్పుడు చికిత్స ఏం అవసరం ఉండకపోవచ్చు. కానీ, పాదాల్లో ఆర్చెస్ ఎలా అభివృద్ధి చెందుతున్నాయో గమనిస్తూ ఉండాలి. అవి అంతగా అభివృద్ధి చెందని పక్షంలో ప్రత్యేకమైన షూలు, ఇన్‌ఫోల్డ్స్ ఇవ్వడం జరుగుతుంది. ఫ్లాట్‌ఫూట్ ఇబ్బంది ఉన్నట్టయితే, బిడ్డకు పాదాలు నొప్పి పుడతాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ ఫ్లాట్‌ఫూట్‌లో రెండు రకాలు ఉంటాయి. ఒకటేమో ఫ్లెక్సిబుల్. అది బిడ్డ మునివేళ్ల మీద నిల్చున్నప్పుడు పాదాల్లో ఆర్చెస్ కనిపిస్తాయి. అదే పాదం కింద పెట్టినప్పుడు ఆర్చెస్ ఉండవు. మునికాళ్లపై నిలబడ్డా, నడుస్తున్నప్పుడు కూడా ఫ్లాట్‌గా ఉంటే దాన్ని రిజిడ్ అంటారు. ఈ పాదానికి వెనకాల ఉండే టెండో ఎక్లిస్ బిగుతుగా ఉందో లేదో కూడా పరీక్షించాల్సి ఉంటుంది. ఏది ఏమైనా, ఇది పెద్ద సమస్య కాదు. కానీ, మీ కుటుంబ చరిత్రలో ఇది ఉంది కాబట్టి, ఒకసారి పిల్లల ఆర్థోపెడిక్ వైద్యుణ్ని సంప్రదించి, సలహా పాటిస్తే మంచిది.

# వడ్డీలు..పన్నుల్లో హేతుబద్ధత ఉండాలి !

ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమననించాల్సి ఉంది. ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. చికెన్, మటన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఆక్వా సామాన్యులకు అందుబాటు లోకి లేదు. దానిని ప్రజల చెంతకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. ప్రజలకు మనదేశంలో లభిస్తున్న ఆహార ఉత్పత్తులు సరసమైన ధరలకు చేరాలి. ప్రధానంగా రొయ్యలను ఇంటింటికీ చేరుకునేలా చేయాలి. 140 కోట్లు జనాభా ఉన్న మనదేశంలో మాంసాహారులు కూడా ఎక్కువే. అమెరికా సుంకాలకు భయపడి కూర్చోకుండా ఆక్వాను ప్రజలకు అందించేలా ప్రణాళికలు చేయాలి. ఇకపోతే ట్రంపం సుంకాలను విమర్శిస్తున్న మనం ..మనవద్ద మోడీ సుంకాలను పట్టించుకోవడం లేదు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే జిఎస్టీ వడ్డింపులు భారీగా తగ్గాలి. ఉచిత పథకాలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలి. తాయిలాలను పక్కన పెట్టాలి. కిలో రూపాయికే బియ్యం పథకానికి పాతరేయాలి. వడ్డీరేట్లు మరింతగా తగ్గాలి. విద్యార్థులు తీసుకునే విద్యారుణాలపై వడ్డీ నామమాత్రంగా ఉండేలా చూడాలి. ఇలా ఆలోచన చేసినప్పుడే, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపాదించింది తిండికి కూడా సరిపోకపోతే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని పాలకులు, వారికి సలహాలు ఇస్తున్న మేధావులు గుర్తించాలి.

# ఈ ఆలయానికి కనిపించని విషసర్పాలు కాపలా..!




## సముద్రపు అల వస్తే మెట్లు కనిపించవు..! ఎలా వెళ్లాలో తెలుసా..?

ఇండోనేషియా సమీపంలో ఉండే బాలి దేశం పేరు మీరెప్పుడైనా విన్నారా..? ఈ దేశం మాత్రమే కాదు చుట్టూ అనేక దేశాలు ఉంటాయి. అవన్నీ దీవుల్లో ఉంటాయి. ఈ దీవులన్నీ హిందూ మహాసముద్రం పరిధిలోకి వస్తాయి. అయితే బాలి దేశం దీవుల చుట్టూ ఆవరించి ఉన్న సముద్రాన్ని మాత్రం జావా సముద్రమని పిలుస్తారు. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే.. ఈ బాలి దేశంలో మహాసముద్రంలో ఉండే ఓ చిన్నపాటి కొండపై ఓ హిందూ దేవాలయం ఉంది. ఇది చాలా ఏళ్ల కిందటి నాటిదని చెబుతారు. ఈ దేవాలయం ప్రత్యేకత ఏమిటంటే.. బాలిలోని తబనాన్ అనే ప్రాంతంలో మహాసముద్రంలో కొండపై ఉన్న ఆలయాన్ని తనాహ్ లాట్ టెంపుల్ అని పిలుస్తారు. ఇది హిందూ దేవాలయం. ఇక్కడ సముద్రం, భూమి రెండూ కలసి దైవంగా ఏర్పడ్డాయని నమ్ముతారు. ఈ ఆలయం చుట్టూ మహాసముద్రం ఉండడం వల్ల పెద్ద ఎత్తున అలలు వస్తుంటాయి. ఒకసారి అల వస్తే ఆలయం మెట్లన్నీ అందులో మునిగిపోతాయి. అల వెళ్లగానే ఆ మెట్లు మనకు కనిపిస్తాయి. ఆ సమయంలోనే ఆ ఆలయంలోకి వెళ్లాల్సి ఉంటుంది. లేదంటే అల వచ్చినప్పుడు మెట్లపైనే ఉంటే ఆ అలతోపాటే సముద్రంలోకి వెళ్తారు. ఇక ఈ ఆలయం చుట్టూ ఉన్న చిన్న చిన్న దీవులను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దారు. దీంతో ఇక్కడికి టూరిస్టులు కూడా పెద్ద ఎత్తున వస్తుంటారు. కాగా ఈ ఆలయం కింది భాగంలో అత్యంత పురాతన వస్తువులు ఎంతో విలువైనవి ఉన్నాయట. కానీ వాటికి కంటికి కనిపించని విష సర్పాలు కాపలాగా ఉంటాయట. ఎవరైనా ఆ వస్తువులను దొంగిలించాలని చూస్తే అవి కాటు వేసి చంపుతాయని ఇక్కడి స్థానికులు చెబుతారు. ఇక ఈ ఆలయంలో ఉండే మరో విశేషమేమిటంటే.. ఈ ఆలయం మొత్తం ఒకే రాయిపై ఉంటుంది. పెద్ద బండను ఆలయంగా చెక్కారు.

దీంతో ఆలయ పరిసరాలు చాలా ప్రకృతి మనోహరంగా ఉంటాయి. ఇక ఉదయం, సాయంత్రం వేళ్లలో సూర్యోదయం, సూర్యాస్తమయాలను చూసేందుకు రెండు కళ్లు చాలవంటే నమ్మండి. అంతటి సుందరంగా ఈ ఆలయ పరిసరాలు దర్శనమిస్తాయి. అయితే ఈ ఆలయానికి వెళ్లాలంటే చాలా ఎక్కువ ఖర్చు పెట్టాల్సి ఉంటుందట. ఎందుకంటే ఇక్కడ ప్రాణాపాయ పరిస్థితులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి.. రక్షణ చర్యలకు ఆ మాత్రం ఎక్కువ డబ్బును పర్యాటకుల నుంచి వసూలు చేస్తారు లెండి. ఏది ఏమైనా ఈ ఆలయ విశిష్టతలు భలే ఆశ్చర్యంగా ఉన్నాయి కదూ.

# లో బీపీ లోతుపాతులు



చాలామంది అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్)తో బాధపడుతుండటం తెలిసిన విషయమే. అయితే, కొంతమంది మాత్రం లో బీపీతో బాధపడుతుంటారు. దీన్ని వైద్య పరిభాషలో హైపోటెన్షన్ అంటారు. రక్త పీడనం స్థాయిలు సాధారణం కంటే తక్కువకు పడిపోయినప్పుడు ఈ స్థితి తలెత్తుతుంది. అంటే బీపీ 90/ 60 ఎంఎం హెచ్‌జీ కంటే తక్కువగా నమోదవుతుంది. లో బీపీ వివిధ కారణాల వల్ల తలెత్తుతుంది. డీహైడ్రేషన్, గుండె సమస్యలు, వాడుతున్న మందులు లాంటివి లో బీపీకి కొన్ని కారణాలు. కొన్ని లక్షణాలను గుర్తిస్తేలో బీపీని పసిగట్టవచ్చు. అవేంటంటే తలతిప్పడం: లో బీపీకి చాలా సాధారణమైన సంకేతం తలతిప్పడం(కండ్లుతిరగడం) లేదాతల తేలిగ్గా ఉండటం.మరీ ముఖ్యం గా తొందరగా లేచే ప్రయత్నం చేసినప్పుడు ఇలా ఉంటుంది. రక్తపోటు స్థాయులు అకస్మాత్తుగా పడిపోవడంతో మెదడుకు రక్త ప్రసారం తగ్గిపోతుంది. దీంతో తల తిరిగినట్టుగా లేదా అస్థిరంగా అనిపిస్తుంది. మసక మసగ్గా కనిపించడం: చూపు మసకగా, తెరలుగా కనిపించడం కూడా లో బీపీ సంకేతమే. రక్తపోటు అకస్మాత్తుగా పడిపోయినప్పుడు ఇలా జరుగుతుంది. మెదడులాగా కండ్లకు కూడా నిరంతరం రక్త సరఫరా జరుగుతూ ఉండాలి. అయితే, రక్తపోటు స్థాయులు పడిపో యినప్పుడు కండ్లు ఆక్సిజన్‌ను సరిపోయినంతగా స్వీకరించ లేవు. ఇది చూపునకు సంబంధించిన సమస్యలకు దారితీస్తుంది.అలసట బలహీనత:

లో బీపీ ఉన్నప్పుడు ఎడతెగని అలసట, కండరాల బలహీనత పీడిస్తాయి. రక్తపోటు స్థాయులు పడిపోవడంతో మన శరీరంలోని అవయవాలు, కండరాలు తగినంత ఆక్సిజన్‌ను, పోషకాల ను గ్రహించలేవు. దీంతో అలసటగా, నిస్త్రాణగా అనిపిస్తుంది.

చల్లటి పాలిపోయిన చర్మం: రక్తపోటు పడిపోయినప్పుడు మన శరీరం మెదడు, గుండె లాంటి కీలకమైన అవయవాలకు రక్తాన్ని పంపించడం మీద దృష్టి సారిస్తుంది. ఇది చర్మం, చేతులు, కాళ్లు పాలిపోవడానికి, చల్లబడటానికి దారితీస్తుంది. చర్మం కూడా చెమటగా, జిగటగా తయారవుతుంది. శరీరం ఉష్ణోగ్రతను క్రమబద్ధం చేసే ప్రయత్నం చేస్తుంది కాబట్టి, ఇలా జరుగుతుంది.

గుండె కొట్టుకోవడం క్రమం తప్పడం: రక్తపోటు స్థాయులు పడిపోయినప్పుడు రక్త ప్రసారం సరిగ్గా జరగడానికి గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది గుండె కొట్టుకోవడాన్ని క్రమరహితంగా లేదంటే బాగా వేగంగా మారుస్తుంది. ఇది ఒక్కోసారి తక్కువ, మరీ తక్కువ శ్వాస (షాలో బ్రీతింగ్)తో కూడా జరగవచ్చు. బీపీఅంటే మన శరీరంలో ధమనుల్లో రక్తం ప్రవహించే పీడనం. గుండె కొట్టుకున్నప్పుడు రక్తం ధమనుల్లో చేరుతుంది. వీటి ద్వారా శరీరం అంతటికీ ప్రసారమవుతుంది. అయితే, మన రక్తపోటు అన్నివేళలా ఒకేలా ఉండదు. వయసు, మందులు తదితర కారణాల వల్ల అది మారుతూ ఉంటుంది. ఇక పైన వివరించిన లో బీపీ లక్షణాలను గుర్తించిన వెంటనే వైద్యుణ్ని సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలి.

# బడుగుల బంధువు కాదు.. బరువు

బడుగు, బలహీన వర్గాల పోరాటానికి,ఆకాంక్షలకు కులగుణన రూపంలో పాక్షిక విజయం లభించింది. ఎవరు ఎంతో వారికంత అన్న న్యాయమైన డిమాండ్ సాధన కోసం ఈ దేశంలోని బహుజనులు దశాబ్దాల నుంచి గళమెత్తుతున్నారు, ఉద్యమిస్తున్నారు. ఏ రాజకీయ ప్రయోజనాల కోసమైతేనేమీ ఎట్టకేలకు కులగణనకు కేంద్రం ఒప్పుకోవడం బీసీలు సాధించిన చరిత్రాత్మక విజయమే. అయితే ఈ గెలుపును తమ ఖాతాలో వేసుకోవడానికి కాంగ్రెస్, బీజేపీలు ఆడుతున్న క్రెడిట్ గేమ్‌ను, పడుతున్న తాపత్రయాన్ని చూస్తుంటే నవ్వొస్తున్నది. అగ్రవర్ణాల ప్రయోజనాలే పరమావధిగా ఉన్న ఈ రెండు జాతీయ పార్టీలకు బహుజనుల పట్ల కొత్తగా పుట్టుకొచ్చిన ప్రేమలోని ఆంతర్యాన్ని, బీసీ హక్కులు, డిమాండ్ల అమలు విషయాల్లో ఆయా పార్టీలు వేసిన రాజకీయ కుప్పిగంతులను బడుగు బలహీన వర్గాలు గుర్తించడం లేదనుకోవడం ఆ రెండు పార్టీల అమాయకత్వానికి నిదర్శనం.

స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ల నుంచి దళిత, గిరిజనులతో పాటు అటుఇటు గా బడుగుల జీవితాలు కూడా పేదరికంలో మగ్గిపోతుండటం, రాజకీయ–ఉద్యోగ అవకాశాలకు ఆమ దదూరంలో నిలవడమన్నది జగమెరిగిన సత్యం. కులగణన పేరుతో బడుగుల పట్ల ప్రేమ నటిస్తున్న కాంగ్రెస్, బీజేపీలు ఏడున్నర దశాబ్దాల నుంచి దేశాన్ని పాలిస్తున్నాయి. కానీ బడుగుల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ, ఉద్యోగ, విద్యా అవకాశాల కల్పనను ఆ రెండు పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయనడంలో ఎలాంటి సందేహం లేదు. బీసీల ఆకాంక్షలు, సమస్యల పట్ల ఈ రెండు పార్టీలకు సైద్ధాంతిక అవగాహన, ప్రాతిపదిక లేనే లేవు. దాదాపు 50 ఏండ్ల పాటు మైనారిటీలు, దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్న కాంగ్రెస్, ఆయా సెక్షన్లలో తమ ఆటలు సాగడం లేదని తెలిసిన తర్వాతే, ఇప్పుడు బహుజన వాదాన్ని నెత్తికెత్తుకుని కపట నాటకానికి శ్రీకారం చుట్టింది. 60 ఏండ్ల పాటు బహుజన వాదం గురించి పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా బీసీలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది. తమ హయాంలో 11 సార్లు జనాభా లెక్కలు తీసినప్పటికీ ఒక్కసారి కూడా కులగణన చేపట్టాలనుకోకపోవడం ఆ పార్టీ సైద్ధాంతిక ఆత్మవంచనకు నిదర్శనం. తమ ప్రభు త్వం కూలిపోయాక వచ్చిన మండల్ కమిషన్, దాని సిఫారసుల అమలుపై 1990 సెప్టెంబర్ 6న లోక్‌సభలో రాజీవ్‌గాంధీ చేసిన ప్రసంగాన్ని ఈ దేశంలోని ఏ బీసీ కూడా కలలో కూడా మరిచిపోడు.

మండల్ కమిష న్ సిఫారసులను అమలు చేసి 27 శాతంబీసీలకు రిజర్వేషన్ ఇస్తే దేశం విచ్ఛిన్నమవుతుంది, కులయుద్ధాలు వస్తాయన్న రాజీవ్‌గాంధీ వ్యాఖ్యలు బహుజన చరిత్రలో అతిపెద్ద ద్రోహంగా మిగిలిపోతాయి. ఇంతేకాదు కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక ప్రమాణాల ఆధారంగా రిజర్వేషన్లు ఉండాలని రాజీవ్ సూచించారు. రాజీవ్ ప్రసంగం తర్వాతనే ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్‌లలోని ఓబీసీలు కాంగ్రెస్‌కు దూరమయ్యారు. అక్కడ కొత్త ఓబీసీ రాజకీయశక్తులు పుట్టుకొచ్చాయి. కులాలవారీగా కాకుండా ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండాలని మూడున్నర దశాబ్దాల కింద ప్రకటించిన కాంగ్రెస్‌కు రిజర్వేషన్ల అసలు లక్ష్యం, ఉద్దేశం ఇప్పటికీ అర్థం కాలేదు. ఈరోజు బహుజనుల పట్ల ఎక్కడ లేని ప్రేమను నటిస్తున్న కాంగ్రెస్, 50 ఏండ్ల క్రితమే బీసీలకు తగిన రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి ఉంటే ఈనాడు రాహుల్‌గాంధీ పాదయాత్ర చేయాల్సిన అవసరం ఉండేది కాదు. కులగణన ప్రకటనను కేంద్ర ప్రభు త్వం చేసిన వెంటనే రాహుల్ గాంధీ ఒక్కడితోనే ఇది సాధ్యమైందన్న కాంగ్రెస్ వాదనలో ఆవగింజం త నిజం కూడా లేదు.




బీజేపీ మత ఎజెండాను ఎదుర్కోవడానికి, తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు గతాన్ని మరచిపోయి, బహుజనవాదంతో లభించే ఓట్ల కోసమే రాహుల్‌గాంధీ ఈ డ్రామాలు ఆడుతున్నాడు. రాహుల్‌గాంధీ కులగణన రాగం ఎత్తుకున్న తర్వాత రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్‌లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఆయా రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేపట్టలేదో కర్ణాటకలో పదేండ్ల కిందట జరిగిన కులగణనను ఇప్పటికీ ఎందుకు బయటపెట్టడం లేదో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణ న సర్వేను మోడల్‌గా రాహుల్‌గాంధీ చెప్పడం ఆ పార్టీ సిగ్గులేనితనానికి నిదర్శనం. జనాభాకు అనుగుణంగా అవకాశాల కేటాయింపునే కోరుతున్న బహుజనుల దీర్ఘకాలిక డిమాండ్‌ను తుంగలో తొక్కి, అనుకూల సామాజికవర్గాల సంఖ్యను కృత్రిమంగా పెం చేందుకు సర్వేను వాడుకున్నారు. లక్షలాది మంది బహుజనుల సంఖ్యను తక్కువగా చూపించి జరిగిన అన్యాయాన్ని తెలంగాణ మోడల్‌గా దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం విడ్డూరం. 75 ఏండ్లుగా బహుజనుల ఆకాంక్షలను పట్టించుకోకుండా దారుణంగా మోసం చేసినందుకు బీసీలకు రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి. అప్పుడే కాంగ్రెస్ చేసిన పాపాలకు కొంతైనా ప్రాయశ్చిత్తం కలుగుతుంది.

## ద్విపాత్రాభినయంలో చిరంజీవి?



అగ్ర నటుడు చిరంజీవికి ద్విపాత్రాభినయం కొత్తేమి కాదు. ఇప్పటికే పలు చిత్రాల్లో ఆయన డ్యూయల్ రోల్‌లో మెప్పించారు. తాజా సమాచారం ప్రకారం అనిల్ రావిపూడి దర్శకత్వంలో నటిస్తున్న తాజా చిత్రంలో చిరంజీవి మరోమారు ద్విపాత్రాభినయంలో కనిపించబోతున్నట్లు తెలిసింది. 'మెగా 157' వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమాను ఉగాది సందర్భంగా లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నెల 22 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో చిరంజీవి డ్యూయల్ రోల్‌లో కనిపిస్తారని, ఆయన పాత్ర ఆద్యంతం చక్కటి హాస్యంతో సాగుతుందని చెబుతున్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన శైలి సకుటుంబ వినోదప్రధానంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దబోతున్నారని, చిరంజీవి ఇమేజ్‌కి తగినట్లుగా హై ఇంటెన్సిటీ యాక్షన్ కూడా ఉంటుందని అంటున్నారు. షైన్‌స్క్రీన్స్, గోల్డ్‌బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

## నిర్మాతగా నా లక్ష్యమదే!



అగ్ర కథానాయిక సమంత నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై ఆమె నిర్మించిన తొలి చిత్రం 'శుభం' ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. హర్షిత్ రెడ్డి, శ్రియా, శ్రావణి, షాలినీ, చరణ్ ప్రధాన పాత్రల్లో నటించారు.

విశాఖపట్నంలో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ 'నూతన నటీనటులను ప్రోత్సహిస్తూ కొత్త కథల్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ బ్యానర్‌ను స్థాపించాను. వైజాగ్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఇక్కడ చేసిన ప్రతీ సినిమా హిట్ అయింది. వైజాగ్ అభిమానుల్ని చూసి నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది' అని చెప్పింది.

తెలుగులో ఇప్పటివరకు ఇలాంటి హారర్ కామెడీ కథ రాలేదని, సమంత వల్లే ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చిందని దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెలిపారు. బుల్లితెరలో వచ్చే సీరియల్స్‌ని అందరూ తక్కువ చేసి మాట్లాడుతుంటారని, కానీ వాటిపై తనకు చాలా గౌరవం ఉందని, అదే పాయింట్‌ను ఈ సినిమాలో హారర్ ఫార్మెట్‌లో చూపించామని రచయిత వసంత్ మరిగంటి పేర్కొన్నారు. వినూత్న కథా చిత్రంలో భాగం కావడం ఆనందంగా ఉందని చిత్ర తారాగణం ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి సంగీతం: వివేక్‌సాగర్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: క్లింటన్ సెరెజో.

## నయనతార సంచలన నిర్ణయం..!



దక్షిణాది సినీ పరిశ్రమలో లేడీ సూపర్ స్టార్‌గా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నయనతార పారితోషికం మరోసారి వార్తల్లో నిలిచింది. దాదాపు రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగుతున్న ఆమె, తాజాగా ఒక తెలుగు సినిమా కోసం ఏకంగా రూ.18 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించనున్న ఓ ప్రతిష్ఠాత్మక చిత్రంలో నటించేందుకు నయనతార ఇంత భారీ మొత్తంలో రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తున్నట్టు టాలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నయనతార ఇటీవలి కాలంలో నటించిన 'అన్నపూరిణి', 'టెస్ట్' వంటి చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. వ్యక్తిగత జీవితంలో పెళ్లి, కవల పిల్లలతో బిజీగా ఉన్నప్పటికీ, ఆమె క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని తాజా పరిణామం సూచిస్తోంది. బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్‌తో కలిసి నటించిన 'జవాన్' చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడం, ఆ సినిమాకు ఆమె రూ.12 కోట్ల వరకు పారితోషికం అందుకున్నారని వార్తలు రావడం తెలిసిందే. ఈ విజయం తర్వాత నయనతార తన మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని పారితోషికం పెంచారని భావిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి హీరోగా తెరకెక్కనున్న ఓ భారీ బడ్జెట్ సినిమా కోసం నిర్మాతలు నయనతారను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో నటించేందుకు గాను ఆమె రూ.18 కోట్లు డిమాండ్ చేశారని, ఈ విషయంపై ప్రస్తుతం నిర్మాతల బృందం ఆమెతో చర్చలు జరుపుతోందని సమాచారం. ఒకవేళ ఈ వార్త నిజమై, నిర్మాతలు ఆమె డిమాండ్‌కు అంగీకరిస్తే,దక్షిణాది సినీ పరిశ్రమలోనే అత్యధిక పారితోషికం అందుకుంటున్న నటిగా నయనతార సరికొత్త రికార్డు సృష్టించడం ఖాయం. ఇదివరకే నయనతార, చిరంజీవితో కలిసి 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్‌ఫాదర్' చిత్రాల్లో నటించారు. ఇప్పుడు మూడోసారి ఈ క్రేజీ కాంబినేషన్‌రిపీట్ అవుతుందా, నయనతార డిమాండ్ చేసిన పారితోషికానికి నిర్మాతలు అంగీకరిస్తారా అనేది తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే. అయితే, ఈ పారితోషికం వార్త మాత్రం ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## రూ.160 కోట్ల క్లబ్‌లో మోహన్ లాల్ 'తుడరుమ్'..





మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'తుడరుమ్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. విడుదలైన మొదటిరోజు నుంచే హౌజ్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం తాజాగా 11 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 160 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. కేవలం ఇండియాలోనే రూ. 75 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ముఖ్యంగా మలయాళ భాషలో విడుదలైన వెర్షన్‌కు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. మార్చి 27న ఎంపురాన్ అంటూ వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న మోహన్ లాల్ ఈ సినిమా తర్వాత నెల రోజులు కూడా గ్యాప్ తీసుకోకుండానే తుడరుమ్‌ని విడుదల చేశాడు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే పాజిటివ్ రావడంతో జనాలు థియేటర్లకి క్యూ కడుతున్నారు. దీంతో ఎల్2 ఎంపురాన్ తర్వాత తుడరుమ్ చిత్రం మోహన్‌లాల్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. 'తుడరుమ్' చిత్రానికి థరుణ్ మూర్తి దర్శకత్వం వహించగా.. ఈ సినిమాలో మోహన్‌లాల్ సరసన శోభన నటించింది. ప్రకాష్ వర్మ, బిను పప్పు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు.

## ఎండు ఖర్జూరంతో ఆరోగ్యం



ఎండకు ఎన్ని నీళ్లు తాగినా%ౌ%చెమట రూపంలో ఎన్నో లవణాలు బయటకు పోయి నీరసం వస్తుంది. అదే రోజుకు నాలుగు, ఐదు ఎండు ఖర్జూరం తింటే పోయిన లవణాలు తిరిగి వస్తాయి. దీనిలో అనేక పోషకాలు ఉన్నాయి. ఖర్జూరంలో వివిధ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి బరువును నియంత్రించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్నాయి. ఇవి రక్త కణాలను ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది కంటి సంబంధిత రుగ్మతల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఖర్జూరంలో ఫ్లేవనాయిడ్స్ ఉన్నాయి. ఇవి మధుమేహం, అల్జీమర్స్ వ్యాధి, కొన్ని రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215